ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం TELEPHONE : 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రు. పై.	రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

అడ్మినిస్ట్రేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 12/306

సంపుటి 9 సంచిక 293 విజయవాడ, ఏప్రిల్ 26, 1969 శనివారం 6 పేజీలు 12 పైసలు

సమాధులతో వ్యాపారం

సిడ్నీ, ఏప్రిల్ 25— ఆస్ట్రేలియాలోని నగరాలలో శ్మశానాలకు స్థలాలు కొరవడడంవల్ల కొందరు ఇళ్ళ స్థలాల దుకాణాలు వాటిని సమాధులకోసం అమ్మి విపరీతంగా డబ్బు చేసుకొంటున్నారు. యుద్ధానికిపూర్వం ఒక సమాధికి వసూలైన స్థలంఖరీదు ఒక డాలరు అయితే, ఇప్పుడిది మూడు వందల డాలర్లు అయినట్లున్నది. కొందరు పాత సమాధులను వదిగొట్టి, ఆ స్థలాలను కొత్త సమాధులకోసం అమ్ముతున్నారు.

ఫరీదాబాద్ కాంగ్రెసు మహాసభ మందిరిలో అగ్ని ప్రమాదం

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంతో సహా 40 మందికి పైగా గాయాలు

సభ ప్రారంభమైన 30 నిమిషాలకే జరిగిన దుర్ఘటనలో పెండాల్ దాదాపుపూర్తిగా దగ్ధం

నెహ్రూనగర్ (ఫరీదాబాద్), ఏప్రిల్ 25— అఖిలభారత కాంగ్రెసు మహాసభ జరుగుతున్న పందిరికి నేటి ఉదయం అగ్నిప్రమాదం సంభవించి, 30 నిమిషాలలో మూడు వంతులకు పైగా కాలిపోయింది.

ఈ సందర్భంలో జరిగిన తొక్కిసలాటలో మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, మిస్ మణిబెన్ పటేల్, మరి నలభై మంది కాంగ్రెసు కార్యకర్తలు గాయపడినారు.

మహాసభ కార్యక్రమాలు ప్రారంభమైన తర్వాత గంటలోనే (ఉదయం తొమ్మిది గంటలకు) ఈ ప్రమాదం సంభవించింది.

ఈ మంటలను ముందుగా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య గమనించి ఇతరులను హెచ్చరించారు. అవెంటనే వాయకులు ప్రతినిధులు పందిరి విడిచి వెళ్ళిపోయారు.

సభ్యులు మూడు సంఘాలుగా విడిపోయి రాజకీయ, ఆర్థిక సంస్థ కార్యకలాపాలపై చర్చలు జరపవలసినదిగా ఎ. ఐ. సి. సి కార్యదర్శి శ్రీ పాటిల్ అలీ ప్రకటించిన వెంటనే పందిరిలో ఒక మూల మంటలు రావడం సభ్యులు గమనించారు

15 నిమిషాలలోపుగా పందిరిలో సగ భాగం కాలిపోయింది.

విద్యుత్ ప్రసారంలో లోపమే తొలి ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

పందిరిలో వేదికపైవున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, కార్యదర్శి ఎ. ఐ. సి. సి. సభ్యులు మంటలను అర్పడానికి యత్నించారు.

అగ్నిప్రమాదం సంభవించిన అయిదు నిమిషాలలోపుగా రెండు ఫైర్ ఇంజన్‌లు వచ్చినవికావి. నీటి కొరతవల్ల 15 నిమిషాలకు మించి పనిచేయలేకపోయినవి.

వేదికపైవున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొంతమంది తోడ్పాటుతో పందిరి వెలుపలికి వచ్చారు.

ఈ ప్రమాదం సంభవించినప్పుడు వంద మంది ఎ. ఐ. సి. సి. సభ్యులు, దాదాపు 40 మంది జర్నలిస్టులు, కొద్దిమంది ప్రతినిధులు పందిరిలో వున్నారు.

శ్రీ భక్తవత్సలానికి తీవ్ర గాయాలు

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం పందిరి వెలుపలికి పడగెత్తుతుండగా క్రిందపడి పోయారు. ఒక కాంగ్రెసు వలంటీర్ అయనను బయటకు తీసుకొని వెడుతుండగా అయన రెండు చేతులకు దెబ్బలు తగిలినవి. అయన చేతికి ఎముకలు విరిగి వుండవచ్చునని అనుకుంటున్నారు.

ప్రథమ చికిత్స చేసిన తర్వాత అయనను అస్పత్రిలో చేర్చారు.

మిస్ మణిబెన్ పటేల్ పందిరి వెలుపల నిలబడి వుండగా తప్పు నుంచి మండుతున్న ఒక గుడ్డ ముక్క ఆమె తలపై పడడంతో ఆమెకు స్వల్పంగా గాయాలు తగిలినవి.

ఈ తొక్కిసలాటలో మరి 40 మంది కాంగ్రెసు కార్యకర్తలు గాయపడినట్టు తెలుస్తున్నది.

పందిరినుంచి బయటకు వెడుతున్న మరి కొంతమంది ప్రతినిధులపై కూడా కాలుతున్న గుడ్డముక్కలు పడడంతో వారి దోవతులు కాలిపోయినవి.

దర్బంగా నుంచి వచ్చిన ఒక ప్రతినిధి శ్రీమతి సందకుమారి భయాందోళనతో ఎదిరివేగా ఆమెను హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఓదార్చారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన

మంటలు చెలరేగిన తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ఒక ప్రకటన చేస్తూ మహాసభ ఫరీదాబాద్‌లోనే జరుగుతుందని చెప్పారు.

ఇది దురదృష్టకరమైన సంఘటన అని అయితే ఇది విద్యుత్ ప్రసారంలో లోపం వల్ల జరిగినది కాని, విద్రోహ చర్య కాదని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

పందిరి తగులబడిపోయిన తరువాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, ప్రధాన కార్యదర్శులు శ్రీ పాటిల్ అలీ, శ్రీ శంకర్ దయాల్ శర్మ, కొంతమంది హరియానా కాంగ్రెస్ నాయకులు నెహ్రూనగర్ నగర్‌లోని కాంగ్రెస్ అధ్యక్షుని నివాస భవనంలో సమావేశమయ్యారు.

మహాసభను ఫరీదాబాద్ లోనే జరిపాలని పరోక్షంగా జరపకూడదని శ్రీ దేశాయ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మహాసభ మరి ఒకచోట జరిపే ప్రశ్నే లేదని తెలియజేశారు.

పదిహేను మంది ప్రేక్షకుల కొరకు ఫరీదాబాద్‌లో నిర్మించిన హాల్లులో ఒక దానిలో బహిరంగ సమావేశం జరగవచ్చునని శ్రీ నిజలింగప్ప చెప్పారు. అవసరమైతే సమావేశాన్ని ఆదివారాలలోనే జరుపుతామని కూడా ఆయన చెప్పారు.

1941 సంవత్సరంలో ధారి పట్నం జరిపిన పందిరి కొట్టుకుపోయినప్పుడు రామ్‌పూర్‌లో తడిసిపోయిన వస్త్రాలతోనే రీత్యావాదు ఆమోదించిన విషయాన్ని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు.

చిన్న రాష్ట్ర పైనప్పటికీ హరియానా మహాసభకు మంచి ఏర్పాటు చేసిందని. మహాసభను క్రొత్త ప్రాంతానికి మార్చడం ద్వారా హరియానాను విరుద్ధాహ పరచలోపడంలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

లోగడ నిర్ణయించిన ప్రకారం ఉప

(మిగతా 2 వ పేజీలో)

లెబనీస్ మంత్రివర్గం రాజీనామా

బీరూట్, ఏప్రిల్ 25— లెబనీస్ నదీ గడ్డమీద అరబ్ గెరిల్లాలకు క్రియా స్వాతంత్ర్యాన్ని కల్పించాలని కోరుతున్న ప్రదర్శకులకు, భద్రతా దళాలకు మధ్య రెండు రోజులపాటు తీవ్ర సంఘర్షణలు జరిగిన తర్వాత విస్తృతి లెబనీస్ ప్రభుత్వం రాజీనామా చేసింది.

ప్రధాని రషీద్ కరామీ తన రాజీనామా గురించి పార్లమెంట్‌లో ప్రకటన చేస్తూ, క్రైస్తవులు, ముస్లింలు దాదాపు చెరిసమానంగావున్న లెబనాన్ దేశాన్ని ప్రస్తుత సంక్షోభం రెండుగా చీల్చివేస్తే ప్రమాదం తలదాచి హెచ్చరించారు. అయితే, తాను ముస్లిం జాతీయుడనై నప్పటికీగెరిల్లాల చర్యలు, పోరాట హింసాలని అభిలషిస్తున్నట్టు శ్రీ కరామీ పేర్కొన్నారు.

బీరూట్‌లోను, ఇతర లెబనీస్ నగరాలలోను భద్రతా దళాలకు, ప్రదర్శకులకు మధ్య మొన్న జరిగిన సంఘర్షణలలో పదిహేను మంది మరణించారు. పెక్కు మంది గాయపడ్డారు

తన పూర్తయిన తరువాత కూడా కార్మికులను పెద్ద కాంట్రాక్టర్లు తొలగించరాదని మార్క్సిస్టు వర్కర్లు పట్టబడుతున్నందున ఇదిక్కి హైదరాబాద్ ఎలక్ట్రిక్ పాజెక్టు కార్మిక వివాదం అపరిష్కృతంగా నిలిచిపోయింది.

తెలంగాణా అభివృద్ధి సంఘం నియామకం

ప్రణాళిక అమలుకు మరొక ఉన్నత స్థాయి కమిటీ కూడా ఏర్పాటు

ప్రధాని ప్రకటన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 25—

తెలంగాణా సమస్యపై ప్రధాని చేసిన ప్రకటనదృష్ట్యా నేడు రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణా అభివృద్ధి సంఘాన్ని, ప్రణాళిక అమలుకు మరొక సంఘాన్ని నియమించింది.

తెలంగాణా అభివృద్ధి సంఘానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ప్రణాళిక అమలుకు ఏర్పాటుచేసిన కమిటికి ప్రణాళిక సంఘం సహాదాయ చైర్మన్‌గా వుంటారు.

తెలంగాణా అభివృద్ధిసంఘంలో ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్‌తోపాటు, ఎనిమిదిమంది తెలంగాణా మంత్రులు ప్రాంతీయసంఘ చైర్మన్ శ్రీ జె. బొక్కారావు సభ్యులుగా వుంటారు.

ప్రణాళిక అమలుకు ఏర్పాటుచేసిన కమిటీలో కేంద్ర హోమ్, ఆర్థికశాఖలలో జాయింట్ సెక్రటరీలు (ఇద్దరు) ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ హైవేస్ సెక్రటరీలతో పాటు అదనపు చీఫ్ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు.

పంచవర్ష ప్రణాళికా పథకాల దృష్ట్యా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కార్యక్రమం అమలుకు అభివృద్ధి సంఘం కృషి చేస్తుంది. తరచు ఈ కృషిని ఈ సంఘం పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వానికి సముచిత సిఫారసులను చేస్తుంది.

తెలంగాణా ప్రాంతంలో త్వరితగతిని సాధించవలసిన ఎత్తకాల అమలు జరిగే తీరును ప్రణాళిక అమలుకు ఏర్పాటుచేసిన కమిటి సమీక్షిస్తుంటుంది. ఈ కమిటీ ప్రతి మూడు నెలలు సమావేశం అవుతుంది.

ఈ కమిటి ప్రధానికి, ముఖ్యమంత్రికి సముచిత సిఫారసులను చేస్తుంటుంది. ప్లానింగ్ సెక్రటరీ ఈ కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కౌలుదారీ చట్టంలో నిబంధన రద్దు

హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 25— ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా) కౌలుదార్ల చట్టంలో 34 వ నిబంధనను హైకోర్టు రద్దు చేసింది.

నిర్ణీత వేదీ నుంచి భూములపై కౌలుదారుకు హక్కు వుంటుందని ఈ నిబంధన కింద ఉత్తర్వు జారీచేశారు. చట్టంచేసిన 15 సంవత్సరాల తరువాత ఇట్టి నిబంధనను అమలుకరపడం సముచితంకాదని హైకోర్టు పేర్కొన్నది.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల సెంట్రల్‌బోర్డు 42 వ సమావేశం 26 వ తేదీన కొచ్చిన్‌లో జరుగుతుంది.

"ఒకరు తప్పు చేసినందున వారిని చెళ్ళిపొమ్మనడం తేలికే. తప్పులు చేసిన వ్యక్తికి బయటకు పోవడం కూడా తేలికే. కాని అది పరిష్కారం కాజాలదు" —ముఖ్యమంత్రి

"ప్రజల అవసరాలను తీర్చగలిగింది కాంగ్రెసు పార్టీ మాత్రమే"

విషయనిర్ణయ సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటన

పార్టీలో క్రమశిక్షణారాహిత్యంపట్ల ఆందోళన

నెహ్రూనగర్, ఏప్రిల్ 25— దేశంలో ఇప్పటికి కాంగ్రెసు పార్టీ మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి, ప్రజల అవసరాలను తీర్చగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో జరిగిన మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఓడిపోయినప్పటికీ, క్రమశిక్షణా రాహిత్యం ప్రబలిపోట కారణమున్నప్పటికీ, దేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని కాంగ్రెసు పార్టి మాత్రమే ఏర్పాటు చేయగలదని తాను గట్టిగా అభిప్రాయపడుతున్నానని శ్రీ నిజలింగప్ప అన్నారు.

పార్టి కార్యకర్తలు, నాయకులు విశ్వాసంతో ధైర్యంతో కలసి మెలసి పనిచేసిన పక్షంలో కాంగ్రెసు పార్టీ మరింత బలపడగలదన్న ప్రగాఢ విశ్వాసాన్ని శ్రీ నిజలింగప్ప వ్యక్తం చేశారు.

కాంగ్రెసువాదులు క్రమశిక్షణా రాహిత్యానికి స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో సమైక్యంగా కృషి చేయాలని అయన నిజ్జప్తి చేశారు.

విషయ నిర్ణయ సంఘం సమావేశం నేటి ఉదయం పేవాదళ్ వందేమాతరం "వందే మాతరం" గీతాన్ని ఆలాపించడంతో ప్రారంభమైనది.

చక్కగా అలంకరించిన వేదికపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మురార్జి దేశాయ్, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ వై. బి. చవాన్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సి. సి. గుప్తా, ఇతర వర్కింగ్ కమిటీ సభ్యులు, కొంతమంది ముఖ్యమంత్రులు ఆసీనులైనారు.

వేదిక వెనుక మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూల విలువెత్తు చిత్రపటాలు వుంటాయి.

మధ్యంతరం ఎన్నికల ఫలితాలు

గోవాలో ఎ.ఐ.సి.సి. సమావేశం జరిగిన తర్వాత వాల్గు రాష్ట్రాలలో మధ్యంతరం ఎన్నికలు జరిగినవని శ్రీ నిజలింగప్ప అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ప్రభుత్వం ఏర్పడగా, పంజాబ్‌లో అకాలీదళ్-జనసంఘం మిశ్రమ ప్రభుత్వం ఏర్పడిందని, అధ్యక్ష పరాజయం తీహార్,

(మిగతా 4 వ పేజీలో)

"మారుతున్న దేశస్థితికి అనుగుణంగా నడవాలి"

పార్టీ కార్యకర్తలకు శ్రీ బాజ్‌పాయ్ పిలుపు

బొంబాయిలో జనసంఘం సభలు ప్రారంభం

దీనదయాళ్‌నగర్ (బొంబాయి), ఏప్రిల్ 25— దేశంలో మారిపోతున్న రాజకీయ పరిస్థితికి త్వరగాను, అనుగుణంగాను నడచుకొనవలసిందని జనసంఘం అధ్యక్షులు శ్రీ బాజ్‌పాయ్ నేడిక్కడ ప్రారంభమైన పార్టీ 15 వ వార్షిక సమావేశంలో కార్యకర్తలను ఉద్బోధించారు.

పరిస్థితిని ఆలోచించి, నిర్ణయాలు గైకొని, పార్టి కార్యకర్తలందరు సమష్టిగా పనిచేయవలసిన అవసరాన్ని గురించి అయన పొక్కిచెప్పారు.

పార్టి వార్షిక సమావేశం నేటి ఉదయం దీన పూజతోను, వేదమంత్ర పఠనంతోను ప్రారంభమైంది.

తొలుత శ్రీ బాజ్‌పాయ్, 'భారత మాతకి జై' అంటూ పెద్ద పెట్టున జరిగిన నినాదాల మధ్య పార్టి కాషాయ ధ్వజాన్ని ఆవిష్కరించాడు.

స్వర్గీయ దీనదయాళ్ ఉపాధ్యాయకు స్మృత్యంజలిపటించే తీర్మానాన్ని శ్రీ బాజ్‌పాయ్ ప్రతిపాదించాడు. సమావేశం తీర్మానాన్ని ఆమోదించి రెండు నిముషాలు మౌనం పాటించింది.

శ్రీ ఉపాధ్యాయకు నివాళులు అర్పిస్తూ, అయన ఆత్మ ఎల్లపుడు పార్టిని నడిపించగలదని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

ఈ సమావేశంలో కడచిన సంవత్సరం పార్టి అమలుపరించిన కార్యక్రమాలను పరిశీలించి ఈ సంవత్సరం కార్యక్రమాన్ని నిర్ణయించ గలదని అయన పేర్కొన్నారు.

ఈ సదస్సుకు నలభైవేల మంది ప్రతినిధులు హాజరయినారు. బొంబాయిలో సభ జరగడం ఇది రెండవసారి.

శ్రీ దీన దయాళ్ అకుంఠిత దేశభక్తుడు, మేధావి, సమర్థుడైన నాయకుడని, అయన రాజనీతిజ్ఞతతో స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినికి పార్టిని నడిపించడానికి కృషిచేశారని ఆ తీర్మానంలో వుంది.

స్వర్గీయులు శ్రీయుతులు అన్నదురై, డాక్టర్ సంపూర్ణానంద్ యోగేశ్ చంద్రదలో పాధ్యాయ, బాలాజీ హరిదాస్, పండిట్ వసేకర్, పార్టి కార్యకర్తలు సుందర్‌లాల్ రాయ్, ఆర్. ఎస్. రతి, ఆర్.ఏ. పాండ్య, భట్నగర్ రామ్‌లాల్‌ల పట్ల సామ్యతాపం ప్రకటిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.

చతుర్థ ప్రణాళిక

చతుర్థ ప్రణాళికను వనరులను ప్రాతిపదికగా చేసుకొని రూపొందించాలని, ఉద్యోగ

(మిగతా 4 వ పేజీలో)

వరంగల్‌లో పికెటింగ్ జరిపిన 25 మంది అరెస్టు

మెదక్ జిల్లాలో పోస్టాఫీసు రికార్డు దహనం

మహబూబ్‌నగర్ జిల్లాలో బస్సుపై రాళ్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 25—

వరంగల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసుముందు పికెటింగ్ జరిపినందుకు, నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న రాత్రి నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందున హైదరాబాద్‌లో ఆంధ్ర పేట పద్ద 19 మంది బాలురను అరెస్టుచేశారు. అరెస్టుఅయినవారిని దారి వేరస్థల కోర్టులో హాజరుపెట్టారు. మందలించిన తరువాత వారిని విడుదలచేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా టౌన్‌హాల్ వద్ద ఒకేఒక విద్యార్థి ఆర్. టి. సి. బస్సుపై రాళ్ళు రువ్వగా బస్సు విండ్‌స్క్రీన్ దెబ్బతిన్నది. డ్రైవరుకుకూడా దెబ్బతగిలాయి విద్యార్థి పారిపోయాడు.

(మిగతా 4 వ పేజీలో)



1969 ఏప్రిల్ 26 శనివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి
నవమి: సా॥ 3_52 ఆశ్లేష: సా॥ 2_44
వర్జ్యం: రా॥ 3_32 నుంచి 4_14 వరకు

1969 ఏప్రిల్ 27 ఆదివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి
దశమి: సా॥ 4_50 మఘం: సా॥ 4_21
వర్జ్యం: రా॥ 12_35 నుంచి 2_14 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఉద్రేకం, ఉక్రోషం—2

కాంగ్రెసువాదుల కన్వెన్షన్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎంత ఉద్రేకంతో, ఎంత ఉక్రోషంతో ప్రసంగించారో ఆ ప్రసంగంలోని మరొక భాగాన్ని పరిశీలిస్తే మరింత స్పష్టంగా తెలుస్తుంది.

మా సమకాలిక పత్రికలలో ఒకదాని రిపోర్టు ప్రకారం "ఒకరు తప్పు చేసినందున వారిని వెళ్ళిపొమ్మనడం తేలికే. తప్పులుచేసిన వ్యక్తికి బయటికి పోవడంకూడా తేలికే, కాని, అది పరిష్కారం కాజాలదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

కొన్ని సూత్రాలను ప్రవచిస్తున్న ధోరణిని ఈ ఘట్టంలో ముఖ్యమంత్రి అనుసరించినా, తాను కొన్ని తప్పులు చేసిన సంగతిని ఆయన అంగీకరిస్తున్నారన్న ధ్వని ఈ పలుకులలో లేదా? నిజానికి ఈ సంగతిని ఒక ధ్వనిగానే ఆయన అంగీకరించినట్టు అనుకోవలసిన పనిలేదు. తన ప్రసంగంలోని మరొక ఘట్టంలో ఆయన ఏమన్నారో చూడండి:

"చేసిన తప్పులు ఒప్పుకొనడం గాంధీజీ శిష్యుడుగా నా విద్యుక్త ధర్మం."

తెలంగాణా విషయంలో జరిగిన పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని పరిపాలించడంలో తప్పులు శ్రీ సంజీవరెడ్డి హయాంలోనే ప్రారంభమైనవని, శ్రీ సంజీవయ్య హయాంలో అవి కొనసాగినవని, 1968 జులై వరకు ఆ సంగతి తనకు తెలియదని, తనకు తెలిసినవెంటనే ఆ తప్పులను చక్కచేయడానికి తాను చర్యలు తీసుకున్నానని అదే ప్రసంగంలో చెప్పిన ముఖ్యమంత్రి అంతలోనే ధోరణి మార్చడం, తాను కూడా తప్పులు చేసినట్టు అచ్చుకొనడం—ఇక్కడ స్వవచనవ్యాఘాతం లేదా? ఉద్రేకానికి, ఉక్రోషానికి లోనుగాకపోతే ఇట్టి స్వవచనవ్యాఘాతానికి ఆయన తా విచ్చివుండేవారా?

ఏమైనా, గాంధీజీ శిష్యునికి తగిన ఉదాత్త ధోరణిలో ఆయన తన తప్పులను అచ్చుకున్న తర్వాత, ఆ తప్పులను చేసినందుకు ఏదో ప్రాయశ్చిత్తాన్ని స్వయంగా చేసుకోవలదా? తన తప్పులకే కాక, తన సహచరుల తప్పులకు కూడా గాంధీజీ స్వయంగా ప్రాయశ్చిత్తం చేసుకున్న ఘట్టాలు లేవా? తన తప్పులను అచ్చుకొనడంలో గాంధీజీ శిష్యునివలె వ్యవహరించిన ముఖ్యమంత్రి "ఇన్ని తప్పులు చేశారు కాబట్టి, మీరు మీ పదవినుంచి వైదొలగాలి" అని చెబుతున్నవారిని పదవీ వ్యామోహపరులని నిందించడం తగునా?

పైగా, ఆయనను పదవి నుంచి వైదొలగవలసిందిగా చెబుతున్నది ఒకరిద్దరు కాదయ్యె; వందలు, వేలు కాదయ్యె; దాదాపు నాలుగు కోట్లమంది అదే మాట అంటున్నారయ్యె! "ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని అందరు—అంటే అన్ని ప్రాంతాల వారు—పొమ్మని అంటున్నారు" అని తన తోటి మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు స్వయంగా అంగీకరించారయ్యె! అయినప్పుడు "పోవడం తేలికే. కాని, అది పరిష్కారంకాదు" అని చెప్పడానికి తనకు హక్కు వున్నదా?

"నేను తేలికగా పదవిలోకి రాలేదు" అని ముఖ్యమంత్రి చెప్పినమాట నిజమే కావచ్చు. "పాతికేళ్ళు క్రిందా, మీదా పడి, కాళ్ళు చేతులు విరగగొట్టుకుని" ఆయన పదవిలోకి వచ్చిన మాట కూడా నిజమేకావచ్చు. అయినా, చివరికి పదవిలోకి వచ్చింది ప్రజాభీష్టానుసారంగా. ఆ ప్రజలే "మరి మీరు వైదొలగాలి" అని చెప్పినప్పుడు వారి మాటకు విలువ నివ్వడం తన ధర్మంకాదా? ప్రజాభిప్రాయం వ్యక్తమయ్యేది ఎన్నికల సమయంలోనే కాదు. అది వివిధ సమయాలలో, వివిధ రూపాలలో వ్యక్తమౌతుంది. ఎప్పుడు, ఏ రూపంలో వ్యక్తమైనా దాన్ని మన్నించడం ప్రజాస్వామ్యవాది ధర్మం కాదా? ఒకవైపున ప్రజాస్వామ్యాన్ని గురించి ధర్మోపన్యాసం చేస్తూనే మరొవైపున ప్రజాభిప్రాయాన్ని మన్నించక పోవడం తగునా?

ఇంతేకాక, "పాతికేళ్ళు కిందామీదా పడి, కాళ్ళుచేతులు విరుగగొట్టుకుని నేను పదవిలోకి వచ్చాను" అని ముఖ్యమంత్రి పలికిన పలుకులలో "ఇంత కష్టపడి సంపాదించుకున్న పదవిని వదలిపెట్టి పొమ్మంటే పోతానా?" అనే ధ్వని స్పష్టంగానే లేదా? ఉద్రేకానికి, ఉక్రోషం జతకారపోతే ఈ ధ్వని వచ్చే మాటలను ముఖ్యమంత్రి అని వుండేవారా?

ఆర్గురు ఈజిప్టు సైనికుల మృతి

ఇజ్రాయెల్ సేనలతో శుక్రవారంనాడు తీవ్ర సంఘర్షణ

టెల్‌అవీవ్, ఏప్రిల్ 25— నేటి తెల్లవారుజామున తన గస్తీ దళంతో జరిగిన పోరాటంలో ఆర్గురు ఈజిప్టు సైనికులు మరణించినట్లు ఇక్కడ ఇజ్రాయెలు సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఈజిప్టు సైనికులు సూయెజ్ కాల్వను దాటి ఆక్రమిత సినాయి ప్రాంతంలోకి చొచ్చుకొనిరాగా ఈ సంఘర్షణ చెలరేగినట్టు ఆయన ప్రకటించారు.

ఎల్. క్యాంటీరాకు ఉత్తరంగా మూడు కిలోమీటర్లలో జరిగిన ఈ పోరులో ఒక ఇజ్రాయెల్ సైనికుడు గాయపడినట్టు ఆయన చెప్పారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ గెరిల్లాలతో ఈ వారంలో జరిగిన సంఘర్షణలలో ఇది వాగ్దాపడి అని ఆయన చెప్పారు.

కయిరో ప్రకటన

కైరో, ఏప్రిల్ 25— ఈజిప్షియన్, ఇజ్రాయెలీ సేనలమధ్య నిన్నర్రాత్రి సూయెజ్ కాల్వారంగంలో దాదాపు రెండు గంటల పాటు పోరాటం ప్రజ్వరిల్లినట్టు కయిరో రేడియో వెల్లడించింది.

ఇజ్రాయెలీ సైనికులు నిత్తర లేన్స్‌కు దక్షిణంగా వున్న ప్రాంతంపై అగ్నివర్షం కురిపించగా, ఈజిప్షియన్ సేనలు ఎదురు కాల్పులు జరిపినట్లు ఆ రేడియో తెలియజేసింది.

జోర్డాన్ రంగంలో కాల్పులు

అమ్మాన్, ఏప్రిల్ 25— జోర్డానులోని దక్షిణ విభాగంలో అల్మఘుటాస్ ప్రాంతంలో నిన్న జోర్డానియన్, ఇజ్రాయెలీ సేనలకు మధ్య కాల్పులు జరిగినట్టు ఇక్కడ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఈ సంఘటనకు ఇజ్రాయెలీలు బాధ్యులని ఆయన ఆరోపించారు.

అంతర్జాతీయ ముస్లిం సమావేశం

అరబ్ గెరిల్లా కమాండోస్‌కు అనుమతి నిరాకరణ

కౌలాలంపూర్, ఏప్రిల్ 25— పాలస్తీనా విమోచన సంస్థ ఎల్‌ఫటాకు చెందిన అరబ్ గెరిల్లా కమాండోస్‌కు గత మంగళవారం నాడు ఇక్కడ జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనడానికి అనుమతి నిరాకరించారు.

ఈ సమావేశం రాజకీయాలతో సంబంధం లేనిది కనుక, కమాండోస్ ప్రభుత్వం పంపిన కార్యకర్తలు కాకు కనుక అనుమతి నిరాకరించినట్టు తెలుస్తున్నది.

సమావేశంలో కమాండోస్ పాల్గొనడం మలేసియా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించగలదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీనంబియార్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25—ఆంధ్ర ప్రదేశ్ మాజీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ రిట్ పిటిషన్‌ను త్రోసిపుచ్చుతూ చెప్పిన తీర్పుపై సుప్రీం కోర్టు కు అప్పీలు చేసికొనడానికి నేడు ఢిల్లీ హైకోర్టు అనుమతి నిచ్చింది.

తనను పస్పెన్షన్‌లో వుంచడంలో కేంద్రం దర్మ చట్ట విరుద్ధమని శ్రీ నంబియార్ వకాలుచేశారు. ఆయన రిట్ పిటిషన్‌ను విరాకరిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తీసికొన్న చర్య అక్రమమైనదని విరూపించినప్పటికీ కేంద్రం చర్య ప్రమేయిద్దం కాజాలదని హైకోర్టు నిర్ణయించింది.

అఖిలభారత స్థాయిని అనుసరించిన క్రమశిక్షణ, ఉద్యోగ నిబంధనలకు విరుద్ధంగా తనకు సస్పెండు చేసినట్టు శ్రీ నంబియార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

రష్యన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం హుబ్లీ ఆగమనం

హుబ్లీ, ఏప్రిల్ 25—ముగ్గురు సభ్యులుగల రష్యన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నేడు ఇక్కడికి వచ్చింది. ఈ బృందానికి బోరిస్ పవ్లినాక్ నాయకత్వం వహిస్తాడు. ఆయన రష్యా సినిమాటోగ్రఫీ శాఖకు మంత్రి.

ఉభయ దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేయడం ఈ ప్రతినిధి వర్గం లక్ష్యమని శ్రీ పవ్లినాక్ విలేకరులు సమావేశంలో అన్నారు.

చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

ప్రజల పొదుపార్థం దేశంలో ఏర్పాటైన అత్యంత ప్రధానమైన వ్యవస్థలలో రైల్వేల తర్వాత పేర్కొనదగినది విద్యుత్‌సరఫరా పరిక్రమే. రైల్వేలలో మొత్తం పెట్టుబడి రు. 4070 కోట్లు కాగా, ఈ పరిక్రమలో పెట్టుబడి రు. 3500 కోట్లు వున్నది.

దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలు మనకు స్వాతంత్ర్యం లభించిన నాటినుంచి పదిరెట్లు ఎక్కువ అయినాయి. ఈనాడు కోటి 45 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం కల్పించబడింది. కేవలం అంతకెనుబట్టి చూడగా, ఈ అభివృద్ధి గొప్పగానే కన్పించినా, విద్యుచ్ఛక్తి సగటున తలఒక్కరికి దాదాపు 75 యూనిట్లు మాత్రమే వుంటున్నది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన మిగిలిన దేశాలవిలనకంటు మనం ఈ విషయంలో "ఎంతగానో వెనుకబడి వున్నాము. కొన్ని దేశాలలోనైతే ఈ సగటు వాడకం మనవాడకానికి నూరు రెట్లు కూడా ఉన్నది.

మధ్యేమార్గంగా, మనదేశంలో విద్యుచ్ఛక్తి సగటు వాడకం 300 యూనిట్లకు పెరిగేందుకు వీలు ఐదవచ్చు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలన్నప్పటికీ, మనం అదనంగా నాలుగుకోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవలసి వస్తుంది. దీన్నిబట్టి మనం ఎంత ప్రయత్నంగా కృషి చేయవలసి వున్నదో గ్రహించవచ్చు.

దేశంలో విద్యుచ్ఛక్తి వ్యవహారాలకు సంబంధించిన కేంద్ర సంప్రదింపుల మండలి తీర్మానించిన ప్రకారం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాలకు వాగ్దాన ప్రణాళికలో మరింత హెచ్చు ప్రాధాన్యం చూపబడుతున్నాము. పొలాలకు నీరు పెట్టే పంపులు 1,50,000 కు సాలీనా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని లోగడ అనుకున్నదల్లా ఇప్పుడు ఆ లక్ష్యాన్ని 2,50,000 పంపుసెట్లకు పెంచడం జరిగింది.

సాలీనా మూడు లక్షల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు వీలున్నదని పార్లమెంటువారు సంతోషం విపాస్తు చేసింది. ఇలా చేయడానికి డబ్బు కొరత అనేది అటంకం కాదని బాబూ విపారను చేసింది. ప్రణాళికతో నిమిత్తం లేకుండా ఇతర్ర బాబూమి తనఖా బ్యాంకులు మామూలు బ్యాంకులవంటి సంస్థల ద్వారాను గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకై ఆయా గ్రామాలలో అందువల్ల ప్రయోజనం పొందేవారి వద్ద నుంచి డిపాజిట్లు రూపేణాను కలిపి, మరో 150 కోట్ల రూపాయల వరకు సేకరించేందుకు వీలున్నది. అదనంగా మరికొంత సొమ్ము సమకూర్చుకునేందుకు ఇతర చర్యలను గురించి కూడా శ్రద్ధగా యోచింపబడుతున్నది.

వేర్వేరు రాష్ట్రాలమధ్య, ప్రాంతాలమధ్య విద్యుచ్ఛక్తి సరఫరాకు వదుపాయాలను కల్పించే పనిని ఆయా రాష్ట్ర ప్రణాళికలకు సంబంధం లేకుండా కేంద్రం తలపెట్టే పథకాలుగా ఇకనుంచి పరిగణించేందుకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది. ఆ ప్రకారమే అలాంటి పథకాలను మంజూరుచేయడం, వాటికిగాను వాగ్దాన ప్రణాళికలో సొమ్ము కేటాయించడం జరుగుతున్నది.

దేశం మొత్తంమీద వాగ్దాన ప్రణాళిక ఆరంభం నాటికి కోటి 45 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసేందుకు వీలున్నది. ప్రణాళికాంతానికి రెండు కోట్ల 60 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలు కల్పించాలని సంకల్పం. ఆ సమయానికి దేశమంతటా కలిపి కోటి 85 లక్షల కిలోవాట్లవిద్యుచ్ఛక్తికి గిరాకీ వుండగలదనిఅంచనా.

విద్యుత్ సరఫరాకు సంబంధించి ఇది వరకే చేపట్టిన పథకాలను పూర్తిచేయాలని, అవసరమని పించిన చోట్లనల్లా ఉన్న పదుపాయాలను పెంచగు పరచాలని, అదనంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి

డాక్టర్
కె. ఎల్. రావు
(కేంద్రప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి)

చేసేందుకు అవకాశాలున్న ప్రాంతాలలో సరఫరా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని సంకల్పం. దశలవారీగా పని జరుపుకుంటూ వచ్చి, చివరకు దేశంలో ఒక మూల నుంచి మరొక మూలకు అవసరాన్ని బట్టి, విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు అవకాశం కల్పించాలి లక్ష్యం. ఆ ఉద్దేశ్యంతోనే వాగ్దాన ప్రణాళికా కాలంలో జరుగుతుంది.

అధికారోత్పత్తికి గాను పొలాలకు నీరు పెట్టుకోడానికై పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయించుకొనాలనే అభిలాష రైతాంగంలో వృద్ధి చెందుతున్న కొద్దీ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే కృషి అంతకంతకు క్షీప గతిని పొగడానికి అవకాశముంటుంది. గాంధీ శత జయంత్యుత్సవ సంవత్సరం ముగిసేనాటికి. అనగా 1970 అక్టోబర్ 2 నాటికల్లా, మొత్తం ఒకలక్ష గ్రామాలకు విద్యుత్ సరఫరా వదుపాయం లభించేట్టు చూడాలని సంకల్పించబడింది.

ముందు రానున్న ప్రణాళిక కాలంలో ఆయా పథకాలను చేపట్టడానికి వీలుగా జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు అనువైన స్థలాలన్నిటిని గురించి మరింత శ్రద్ధగా పరిశీలనజరిపి వుండాలి. దేశంలో విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు సంబంధించి కొన్ని నెలల క్రితం ఏర్పాటైన పరిశీలక బృందం అభిప్రాయపడింది. వాగ్దాన ప్రణాళిక ముగిసిన కొద్ది సంవత్సరాలలోనే ప్రయోజనాలు అందుబాటులోకి రావడానికి వీలుగా అనేక విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో ముందు చర్యలు తీసుకోవడం అవసరమని సూచించింది. ఈ పని జరిపించడానికి మొత్తం 3,462 కోట్ల రూపాయలు అర్హవుతాయి.

నేటికి కూడా దేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి ఏమంత సంతృప్తికరంగా లేదు. కేరళ, మైసూరు నుంచి కొన్ని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తికి మిగులు ఉంటున్నదని అనుకున్నప్పటికీ, కొరత గలపాడుగు రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు అవకాశాలు ఏర్పడినట్టయితే, ఆ మిగులు సరిపుచ్చుకుంటుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి కొన్ని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తికొరత మామూలుగా వుంటూనే వుంది.

మహారాష్ట్రలో విద్యుచ్ఛక్తి వాడకంపై అడపాదడపా నిర్బంధాలను విధించవలసివుంటుంది. గుజరాత్‌లో కూడా దాదాపు ఇంతే. పంజాబులో విద్యుచ్ఛక్తి వాడకానికిగల గిరాకీని తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. వివిన్న రాష్ట్రాల మధ్య సరఫరా వదుపాయాలు లేని కారణాన ఒక రాష్ట్రంలో ఒక చోట విద్యుచ్ఛక్తి హెచ్చుగా ఉత్పత్తి అయి మిగులు ఉంటున్నప్పటికీ, కొరతగల పొడుగు రాష్ట్రాలకు అది ఉపయోగపడడంలేదు. ఈలోపాన్ని పరిష్కరించడానికి వాగ్దాన ప్రణాళిక మేరకు పాటుపడాలని సంకల్పం.

వాగ్దాన ప్రణాళికను రూపొందించే సందర్భంలో దృష్టిలో వుంచుకోవలసిన అంశాలను, అనుసరించవలసిన సూత్రాలను పేర్కొంటూ జాతీయాభివృద్ధి మండలి, దేశ ఆర్థిక వ్యవస్థలో సాధ్యమైనంత పెరుగుదల అయిదారు శాతం వుండాలని సూచించింది. అంటే సాధ్యమైనంత విద్యుచ్ఛక్తి వాడకం కనీసం 15 శాతం పెరగాలన్నమాట. 1953_63 దశాబ్దంలో దేశంలో సంవత్సర సాలీనా 3.2 శాతం పెరిగినప్పుడే విద్యుచ్ఛక్తి వాడకం 12.6 శాతం చొప్పున ఎక్కువ అయింది. 1973_74 నాటికి దేశంలో విద్యుచ్ఛక్తికి మొత్తం గిరాకి కోటి 85 లక్షల కిలోవాట్లకు పెరుగుకుంది అనుకున్నప్పుడు విద్యుచ్ఛక్తి వాడకంలో పెరుగుదల 13.0 శాతం వుంటుందన్నమాట. ఇది జాతీయాభివృద్ధి వ్యవహారాల మండలి సూచించిన దానికన్న తక్కువే. కనుక దేశంలో విద్యుచ్ఛక్తి వాడకానికి ఇప్పుడనుకున్న లక్ష్యాన్ని ఇంకా తగ్గించడం వాంఛనీయం కాదు. అలా జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినగలదు.

విద్యుదుత్పాదక యంత్రాలను, పరికరాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడాన్ని సాధ్యమైనంత తగ్గించుకుని, దేశంలోనే తయారు చేసేందుకు పూనుకోవాలి. ఇలా కనక జరిగితే ఎంతో విదేశమారక ద్రవ్యం అదా అవుతుంది. వాగ్దాన ప్రణాళిక ఆరంభమైనాటికి, మనదేశంలోని థర్మల్ విద్యుత్ పరికరాల కర్మాగారాలు, సాలీనా 30 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల థెర్మల్ యంత్రాలను, 17 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల జల విద్యుదుత్పాదక యంత్రాలను నిర్మించి ఇవ్వగలవు. ప్రణాళికా కాలంలో మొత్తం ఏడు లక్షల కిలోవాట్ల మేరకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల స్వదేశీ యంత్రాలను వినియోగించుకోగలమని భావిస్తున్నాము.

వార్తలలోని వ్యక్తులు

శ్రీ బి. పి. చాలిహా

ప్రస్తుతం అస్వస్థతవల్ల నెలపుకో వుంది. అతడువాత రాజకీయాల నుంచి విరమించదలచు కుంటున్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విమల ప్రసాద్‌చాలిహా పుష్కరం నుంచి ఆ పదవిలో అవిచ్ఛిన్నంగా వుంటున్నారు. ఇంతకాలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న ఘనత శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియా (రాజస్థాన్ ముఖ్యమంత్రి) తదువాత శ్రీ చాలిహా దేనని చెప్పాలి.

అస్వస్థతకు గురికావడం కారణంవల్ల ఆయన పదవీ త్యాగం చేస్తానని చెబితిన్నప్పటికీ, ఆయనను ఆ పదవి నుంచి తప్పించడం కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి ఇష్టంలేదు. ఎందువల్ల నంటే ఆయన తదువాత ఆ పదవిని అధిష్ఠించగల వారెవరన్న ప్రశ్నకు ఆయన ప్రత్యర్థుల వద్ద గాని, కాంగ్రెసు హైకమాండ్ వద్దగాని వెంటనే లభించే సమాధానం లేదు.

సరిహద్దు రాష్ట్రమైన అస్సాంలో—నాగ, మిజో విద్రోహాలు విరంతరం కల్లోలాలు సృష్టించే అస్సాంలో, ముఖ్యమంత్రి పదవిని నిర్వహించడం కష్టమే.

విద్యార్థి దశలోనే రాజకీయాలలోకి దిగిన శ్రీ చాలిహా అస్సాంలోని శిల్‌సాగర్‌లోను, కలకత్తాలోని సిటీ కాలేజీలోను విద్యాభ్యాసం చేశాడు. ఇంతలో బ్రిటిష్‌వారి విద్యాసంస్థలకు స్వస్తిచెప్పి, స్వాతంత్ర్యోద్యమంలో దూకవలసిందిగా విద్యార్థులకు గాంధీజీ చేసిన శంఖారావం విని, శ్రీ చాలిహా దమువుకు స్వస్తి చెప్పారు. 20 సంవత్సరాల వయస్సులోనే ఆయన జైలుకు వెళ్ళి, ఆడ వెలల శిక్ష అనుభవించాడు. 1942లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేసింది. తిరిగి రెండు సంవత్సరాల శిక్ష.

శ్రీ చాలిహా "ఆటోమేటిక్ స్పిన్నింగ్ వీల్"ను తయారుపెట్టారు. ఖాదీ ఉద్యమంవల్ల ఆయనకు గంగలో అన్నకిక్కి అంది, గాంధీజీ ఆయనను దాదిలో ఉన్నత శిక్షణకు పంపారు.

చాలిహా జీవనపథ జీవితం 1946లో ఆయన అసెంబ్లీకి ఎన్నిక కావడంతో ప్రారంభమైంది. మరుసటి సంవత్సరమే ఆయనకు పార్లమెంటరీ కార్యదర్శి పదవి లభించింది. 1950లో పి.సి.సి. కార్యదర్శి పదవి. మరి రెండు సంవత్సరాలకు అధ్యక్షపదవి ఆయనను వరించాయి. 1953లో ఆయన లోకసభకు ఎన్నిక అయ్యారు కూడా.

అనారోగ్య కారణాల వల్ల 1957 డిసెంబర్‌లో ముఖ్యమంత్రి శ్రీ విష్ణురామ్ మేధి రాజీనామా చేయగా, శ్రీ చాలిహా ఆ పదవిని అధిష్ఠించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆయన అస్సాంను తిరుగులేని నాయకుడు. శ్రీ చాలిహా వయస్సు 57 సంవత్సరాలు.

—టి.

కాంగ్రెస్ సోషలిజం: పరబ్రహ్మ స్వరూపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25— కాంగ్రెస్ సోషలిజం "పరబ్రహ్మ స్వరూపం" వలె నిర్వచించవలసినది శ్రీ పి. రామమూర్తి లోకసభలో వ్యాఖ్యానించారు.

పరబ్రహ్మ స్వరూపం గురించిన తన ప్రశ్నకు గుడువుసుంచి వాచికేతుడు పొందిన "నేతి" "నేతి" అన్న సమాధానమే కాంగ్రెస్ వారి సోషలిజానికి కూడా వర్తించవలసి వచ్చునని ఆయన చెప్పారు.

"మా సోషలిజం మీ సోషలిజం కాదని ఉన ప్రధాని కమ్యూనిస్టులకు చెబుతారు. అయితే, మీ సోషలిజం ఏది?" అని ఆయన కాంగ్రెస్ పక్షం వారిని ప్రశ్నించారు.

"ఉపప్రధాని బోధించేసోషలిజం మా మిత్రులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు బోధించేసోషలిజం వంటిదే నేమో తెలుసుకోవాలని వుంది," అని ఆయన అన్నారు.

అస్పృశ్యతపై శ్రీ శంకరాచార్య ప్రకటన

అఖిల భారత షెడ్యూల్డు జాతుల కార్యవర్గం ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25— అస్పృశ్యతను సమర్థిస్తూ పూరీ శంకరాచార్య ఇటీవల చేసిన ప్రకటనను ఖండిస్తూ అఖిల భారత షెడ్యూల్డు కులాల, జాతుల, తరగతుల సమాఖ్య కేంద్ర కార్యవర్గం తీర్మానించింది.

అస్పృశ్యతను పాటించే వ్యక్తులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు కార్యాచరణ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించాలని కూడా ఆ తీర్మానంలో నిర్ణయించారు కోరారు.

సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ వి. ఎస్. కొవిన్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం గత మంగళవారం నాడు ఇక్కడ జరిగింది.

అస్పృశ్యతను ప్రబోధించే వారికి వ్యతిరేకంగా నల్ల జండాల ప్రదర్శన చేయాలని కూడా నిర్ణయించారు.

మరి ఏడు సంవత్సరాల పరకూ షెడ్యూల్డు కులాలకు, జాతులకు, తరగతులకు రిజర్వేషన్ ఇతర రాయితీలు పొడిగించేందుకు ప్రభుత్వం తలపెట్టినందుకు కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

ప్రభుత్వ కార్యాలయాలలోను, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలోను, స్థానిక సంస్థలలోను ఏకపక్షపు కూటం స్థానాలు తమకు రిజర్వు చేయాలని కోరారు.

మహమ్మదీయులు, క్రిస్టియన్స్, సిక్కులు, బౌద్ధులలో సాంఘికంగాను, ఆర్థికంగాను వెనుకబడిన వారిని వెనుకబడిన తరగతులలో చేర్చాలని కూడా కోరారు.

స్వతంత్ర, మార్క్సిస్టు పార్టీల విధానాలలో పోలికలు

శ్రీ లోబోప్రభు భరోక్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25— లోకసభలోని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ లోబోప్రభు అభిప్రాయం ప్రకారం స్వతంత్ర పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి మధ్య చెప్పుకు విశేషాలలో పోలిక లున్నాయి.

ఉభయ పార్టీల మధ్యగల కొన్ని పోలికలను సభలో నవ్వుల మధ్య ఆయన వివరించారు.

ప్రస్తుతం వున్న ఆర్థిక విధానాన్ని, విదేశాంగ విధానాన్ని ఖండించడంలో కేరళ ముఖ్యమంత్రితో స్వతంత్రపార్టీ ఏకీభవిస్తున్నది.

"ప్రభుత్వ వ్యాపారసంస్థలు వర్తకంలోని గుత్తిపెట్టుబడిదారులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న కుట్ర అని మేముకూడా అంగీకరిస్తాం."

దీనికి కేరళ ముఖ్యమంత్రి కాంగ్రెస్ సోషలిజాన్ని కూడా ఖండిస్తున్నారు" అని ఆయన వివరించారు.

అలీపీర్ విశిష్టతా కేంద్రంలో కాయిర్ ఛెర్మాలజీకి మొదటి బట్చు విద్యార్థులు పది నెలల కోర్సును పూర్తి చేశారు.

ఫరీదాబాద్‌లో పెద్ద అగ్నిప్రమాదం

[1 వ పేజీ తరువాయి]

పంపుల సమావేశాలు బ్యాంకి ఆవరణలోనే జరుగుతాయి.

రేపు సాయంత్రం ఏ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభించే సమయానికి, ఏ. ఐ. సి. సి. సమావేశస్థలం గురించి, బహిరంగ సమావేశం గురించి ఒక నిర్ణయం జరుగుతుంది.

మహాసభ వార్తలను పంపించేందుకు వార్తా సంస్థలు, పత్రికలు పెట్టుకున్న టెలిప్రింటర్లకు విద్యుత్ సరఫరాకు ప్రత్యేక జనరేటర్‌ను ఏర్పాటు చేశారు.

పందిరి తగులబడిపోవడం మూలంగా టెలిప్రింటర్లు దాదాపు లొంబై నిమిషాల సేపు పని చేయలేదు.

విదేశ పదనంతోవున్న ప్రధాని వత్తికా విలేకరులతో మాట్లాడటానికి నిరాకరించారు. ఇది చాలా శోచనీయమైన అని చెప్పి, ఆస్పత్రిలోవున్న శ్రీ భక్తవత్సలంను చూడడానికి వెళ్తున్నానని అమె చెప్పారు.

పెద్ద నష్టంకాదని హర్యానా ముఖ్యమంత్రి వెల్లడి

అగ్నిప్రమాదంవలన జరిగిన నష్టం అంత పెద్దది కాదని, తక్కువ వ్యయంతో పందిరి పేర్పించామని హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ చెప్పారు.

కాని, రెండు నుంచి నాలుగు లక్షల రూపాయలవరకు నష్టం వుంటుందని అనధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మాజీ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంతో సహా సుమారు నలభై మందికి గాయాలు తగిలాయి.

పందిరి ఒక మూల మంటలు లేవగానే లక్షాయాభై వేల చదరపు అడుగుల గల పందిరిలో ఒక మూలనున్న వేదికమీద వున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, అనేక మంది ఇతర నాయకులు బయటకు త్వరగా వెళ్ళిపోయారు.

రేపు సాయంకాలానికి పందిరి తిరిగి నిర్మాణమౌతుందని హరియానా ముఖ్యమంత్రి తరువాత యు. ఎన్. ఐ. విలేకరికి తెలియజేశారు.

మంటలను ఆర్పివేసిన తరువాత శ్రీమతి గాంధి శ్రీ భక్తవత్సలాన్ని గురించి, ఇతర గాయపడిన వారిని గురించి ఆందోళనతో తెలుసుకున్నారు.

శ్రీ కరుణానిధి సంతాపం

నేటి ఉదయం ఎ.ఐ.సి.సి. పందిరిలో జరిగిన దురదృష్టకరమైన అగ్నిప్రమాదంపట్ల తన విచారాన్ని వ్యక్తపరుస్తూ ప్రధాన మంత్రికి, ఉపప్రధానికి, హోం మంత్రికి, ఆహార వ్యవసాయశాఖమంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షులకి, శ్రీ కామరాజ్‌

'ఆర్థిక అసమానతల నిర్మూలనకు సమైక్యంగా కృషి చేయండి'

నెకిరామ్‌నగర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ కాంగ్రెసువాదులకు శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

నెకిరామ్‌నగర్, ఏప్రిల్ 25—

ఆర్థిక అసమానతల తొలగింపుకు కృషి చేయవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

జాతీయ కాంగ్రెసు 72 వ మహాసభల సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ ఆర్థిక, సాంఘిక అసమానతలను తగ్గించడానికి కాంగ్రెసుప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా ఎంతో కృషి చేసినదని, ఇందుకు ఇంకా ఎంతగానో కృషి చేయవలసి వున్నదని ఆయన అన్నారు.

పతాకావిష్కరణ ఉత్సవానికి హాజరైన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, ఉప ప్రధాని శ్రీ మొరార్జీ, హోం మంత్రి శ్రీ వై. బి. చవన్, వర్కింగ్ కమిటీ సభ్యులు, మహాసభ ప్రతినిధులు వున్నారు.

యువకులు ముందుకువచ్చి సాంఘిక, ఆర్థిక రంగాలలో అసమానతల తొలగింపుకు పార్టీకి తోడ్పడాలని శ్రీ నిజలింగప్ప కోరారు.

కాంగ్రెసు సంస్థ, త్రివర్ణ పతాకం ప్రతిష్ఠకు భంగం కలుగకుండా చూడడం ప్రతి కాంగ్రెసువాది విద్యుక్త ధర్మమని ఆయన ఉద్ఘాటించారు.

ఈ పతాకం క్రిందనే పోరాడి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నామని, ఇదే పతాకం క్రింద ఇతర రంగాలలో కూడా పోరాడవలసి వున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

ఈ నాడు సమాజంలో నెలకొనివున్న దారిద్ర్యం, నిరుద్యోగం వంటి చెడుగులను పారద్రోలడానికి కాంగ్రెసువాదులు సమైక్యంగా, కృతనిశ్చయంతో పనిచేయాలని ఆయన ఉద్బోధించారు.

ఆర్థిక వ్యవహారాల ఉప సంఘం

శ్రీ మురార్జీ అధ్యక్షతక్రింద సమావేశాలు జరగగలవట

నెకిరామ్‌నగర్, ఏప్రిల్ 25—కాంగ్రెసు మహాసభల సందర్భంలో జరుగనున్న ప్రధానమైన ఆర్థిక, సాంఘిక వ్యవహారాల ఉప సంఘం సమావేశానికి ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ అధ్యక్షత వహిస్తారు.

అదిలా ప్రకటించిన కార్యక్రమం ప్రకారం ఈ ఉప సంఘం, సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత వహించవలసివుంది. కాని, నిన్న రాత్రి జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో తన నిర్ణయాన్ని మార్చుకున్నట్టు శ్రీమతి గాంధీ ప్రకటించారు.

కాంగ్రెసు మహాసభలో ప్రత్యేకమైన నివేదికలు సమర్పించనున్న మూడు ఉప సంఘాలతో సమన్వయం సంబంధాలను కలిగివుండడానికి ఇటి ఏర్పాటు తోడ్పడగలదని శ్రీమతి గాంధీ అభిప్రాయపడ్డారు.

మిగిలిన రెండు ఉపసంఘాలకు హోం మంత్రి శ్రీ వై. బి. చవన్, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పాటిల్ అధ్యక్షత వహిస్తారు. ఇందులో ఒకటి దేశ రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తుంది. రెండవది పార్టీ పునర్నిర్మాణ కృషిని పరిశీలిస్తుంది.

విదేశ వాణిజ్యంలో ప్రభుత్వ సంస్థలకు ఇతోధికావకాశాలు

మంత్రి శ్రీ భగత్ వివరణ

నెకిరామ్‌నగర్, ఏప్రిల్ 25— విదేశ వాణిజ్యంలో ప్రభుత్వ సంస్థలు విస్తృతమైన కృషిని విస్తరించేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణీతంగా, క్రమబద్ధంగా తగు చర్యలను తీసికొంటున్నది. తమకు అప్పగిస్తున్న కొత్త బాధ్యతలను నిర్వహించడానికి ప్రభుత్వ సంస్థల శక్తి సామర్థ్యాలనుకూడా పెంపొందించడానికి ఎయత్నాలు జరుగుతున్నాయి

విదేశ వాణిజ్యం, సప్లయిలాకు మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పించిన ఒక నివేదికలోనన్నవుల రచనాలా, దిగుమతులు, ఎగుమతుల వాణిజ్యంలో ప్రభుత్వ సంస్థలు సాధించిన పురోభివృద్ధిని సమీక్షించారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ పనిచేస్తున్న తీరును, అది అవలంబిస్తున్న వాణిజ్య విధానాలను సమీక్షించడానికి ఏర్పాటైన కమిటీ తన తాత్కాలిక నివేదికను అందజేసినట్టు, ప్రభుత్వ వాణిజ్య సంస్థను ఎట్టిదం చేయడానికి తీసికొనవలసిన చర్యలు గురించి అది పెట్టిన సూచనలు చేసినట్టు, వాటిని ప్రభుత్వం ఆమోదించి, అమలు పరుస్తున్నట్టు శ్రీ భగత్ పేర్కొన్నారు.

ముద్రాసు అర్బన్‌ల్యాండ్ టాక్స్ చట్టం చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా- పాత దాఖలాలను కూడా పరిశీలు చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందట ముద్రాసు వార్త.

"సంతృప్తిపరచే విధానం హానికరం"

ఏ ఐ. సి. సి. సభ్యులు శ్రీ మణియన్ ప్రభృతుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25—ఎల్లప్పుడూ సంతృప్తి పరచే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించి నట్లయితే రాష్ట్రీయంగా హానికలిగే పరిణామాలు వస్తాయని, ఆ విధమైన ప్రవర్తనను కేంద్ర ప్రభుత్వ అనుసరించగా ప్రజలు భావిస్తారని ఏ ఐ. సి. సి. సభ్యులు శ్రీ అశోక్ కృష్ణదత్తు, శ్రీ టి. మణియన్‌లు పార్టీకి, రాష్ట్రీయ, ఆర్థిక సమస్యలపై ఏ ఐ సి సి కి సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రత్యేకించి కమ్యూనిస్టుల నాయకత్వానగల ప్రభుత్వాలు అన్ని రకాల కోర్కెలను కోరడం ద్వారా కేంద్రాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తాయని వారు తెలియజేశారు.

వ్యవసాయ సమస్య గురించి శ్రీ మణి హ్మణ్యం సమర్పించిన నివేదికలో సూచించిన విధి స్వల్పకాల పథకాల ద్వారా పదునెనిమిది నెలల లోపల ఏవిధమైన పరిణామాలు రావని, వ్యవసాయం ప్రధానంగా రాష్ట్రానికి సంబంధించిన సమస్య అనే విషయం గమనించలేదని వారు తమ నివేదికలో తెలియజేశారు.

డాక్టర్ ధర్మతేజ ఇండియాకు రప్పింపు

త్వరలోనే కాస్టారికా కోర్టు నిర్ణయం చేయగలదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25— జయంతి సిన్హింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ధర్మతేజను, ఆయన పత్నిమణిని ఇండియాకు పంపాలన్న అభ్యర్థనపై కాస్టారికా సుప్రీంకోర్టు త్వరలోనే తీర్పునివ్వగలదని భావిస్తున్నట్టు నేడు లోకసభకు శ్రీ డి. ఎన్. పట్టాభియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా నౌకా వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య తెలియచేశారు.

ధర్మతేజ దంపతులు కోస్టారికన్ పౌర స్వత్వాన్ని కోరుకున్నారో లేదో తనకు తెలియదని మంత్రి అన్నారు.

ఈ వ్యవహారంలో ఇండియా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదనడం నిజం కాదని శ్రీ రఘురామయ్య అండించారు.

ఈ వ్యవహారంపట్ల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని. డాక్టర్ ధర్మతేజను ఇండియాకు రప్పించడానికి సాధ్యమైన ప్రతి చర్యను తీసికొనగలదని అయన హామీ ఇచ్చారు.

20 లక్షల దొంగ బంగారం స్వాధీనం

కాన్పూర్‌వద్ద ఆదాయపు పన్ను అధికారులచే

కాన్పూర్, ఏప్రిల్ 25— ఇక్కడకు సుమారు 81 మైళ్ళదూరంలో వున్న ఎటావాలోని ఒక ఇంటిని ఆదాయపుపన్ను అధికారులు దాడి జరిపి నాలుగువేల ఎనభై కిలోల బంగారం, వెండి, వెండిముద్దలు, 20 కిలోల బరువుగల బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారని. దీని విలువ 20 లక్షలు పైగా వుండగలదని మొన్న ఇక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

ఇంతకు పూర్వం అదే ఇంటి నుంచి 16 లక్షలు విలువగల బంగారపు ముద్దలు, వెండిసరుకు స్వాధీనం చేసుకున్నారు.

భూగర్భ గృహంలో విక్షిప్తం చేయబడిన సొత్తును పట్టుకొనడానికి మూడువారాలు పటింది.

వైర్‌లెస్ లైసెన్సింగ్ ఇన్‌స్పెక్టర్లమని చెప్పుకొని కొందరు వ్యక్తులు ఇటీవల ద్రాడ్‌కాస్ట్ రిసీవరు లైసెన్సు ఫీజులను, లైసెన్సు పుస్తకాలను తీసుకోనిపోయినట్టు ముద్రాసు వార్త.

అధికారానికి రావడానికి యువతరానికి పాఠాలు-2

శాసన మండలి ఎన్నికలో ఎస్. వెంకట్రామారెడ్డి గెలుపు

కాంగ్రెస్ అభ్యర్థిపై 53 ఓట్ల మెజారిటీతో తెలంగాణా ప్రజాసమితి కార్యదర్శి విజయం

"అపఖ్యాతిపాలైపోయిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటనే రాజీనామా చేయా"లని విజేత ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 25—

ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన సాగిస్తున్న తెలంగాణా ప్రజా సమితి, హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట రామారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె ప్రభాకరరెడ్డిపై 53 ఓట్ల మెజారిటీ సాధించి, శాసనమండలికి ఎన్నికకావడంతో తన ప్రప్రథమ ఎన్నికల విజయాన్ని పొందింది.

మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షులుగా కూడా వున్న శ్రీ వెంకట రామా రెడ్డికి మూడువందల అయిదు ఓట్లురాగా, హయత్‌నగర్ సమితి అధ్యక్షులైన ఆయన ప్రత్యర్థి శ్రీ ప్రభాకరరెడ్డికి రెండువందల యాభై రెండు ఓట్లు వచ్చాయి. 23 ఓట్లుమురిగిపోయినవి. ఈ ఎన్నికలో 97 శాతం ఓటర్లు పాల్గొన్నారు.

తన విజయంపై వ్యాఖ్యానిస్తూ, అపఖ్యాతి పాలైన ముఖ్యమంత్రికి, ఆయన సహచరులకు వ్యతిరేకంగా వ్యక్తమైన, స్పష్టమైన ప్రజాభిప్రాయమని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థిని ప్రజలు నిరాకరించిన దృష్ట్యా ముఖ్యమంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని శ్రీ వెంకటరామారెడ్డి కోరారు.

ఈ ఎన్నిక ఫలితం ద్వారా కేంద్ర ప్రభుత్వం తండ్లుతెరచి, తెలంగాణా ప్రజా ప్రీతిని గమనించాలని, ప్రజల మనోభావాలను తెలుసుకొనేందుకు ఇది దక్కిన పరీక్ష అని ఆయన అన్నారు.

తెలంగాణా సమస్యపై ప్రజలఅభిప్రాయాలను స్థానిక సంస్థలతో కూడిన ఎలక్టొరల్ కాలేజి ద్వారా తెలుసుకోవాలన్న శ్రీ నాథ్‌పాయ్ సూచన ఈ ఎన్నికలో సహేతుకంగా ఋజువైనదని శ్రీ రెడ్డి అన్నారు.

ఈ విజయం వెంకటరామారెడ్డి ఒక్కరిదే కాదు. ప్రత్యేక తెలంగాణా సాధన ద్వారా ప్రథమ తరగతి పౌరసత్వ ప్రతిపత్తిని, ఆత్మగౌరవాన్ని సముపార్జించడానికి ప్రస్తుతం అవిరామ పోరాటాన్ని సాగిస్తున్న తెలంగాణా ప్రజలందరి గెలుపు అని ఆయన ఉద్ఘాటించారు.

కలెక్టరేటువద్ద ఎన్నిక ఫలితం కొనడం పెద్ద పెద్ద గుంపులుగా ఆత్యాతురతతో వేచివున్న ఆసంఖ్యాకులైన అయిన అభిమానులు, ప్రజాసమితి నాయకులు ఫలితం తెలిసిన వెంటనే శ్రీ వెంకటరామారెడ్డిని హర్షధ్వానాలతో అభినందించారు.

ఈ సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ జి. మల్లికార్జున్, శ్రీ మదన్ మోహన్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 25— ప్రస్తుత ఆందోళన సందర్భంగా ప్రెసిడెంట్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధించిన విద్యార్థి నాయకుడు శ్రీ జి మల్లికార్జున్, ప్రజాసమితి ప్రథమ అధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్, నగరంలోని ఒక వ్యక్తికా విలేకరి శ్రీ ఎ. వెంకటేశ్వరరావును విడుదల చేస్తూ ప్రదేశ్ హైకోర్టు నేడు ఉత్తరువు చేసింది

శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు తెలంగాణా ప్రజా సమితి ఆహ్వానం

హైదరాబాద్, ఏప్రిల్ 25—రాష్ట్రంలో పరిస్థితి అవగాహన చేసుకోవడం సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్‌నారాయణ్ త్వరలో హైదరాబాద్ సందర్శించాలని తెలంగాణా ప్రజా సమితి అభ్యర్థించింది.

ప్రస్తుతం తిరుపతిలో అఖిల భారత సర్వసేవాసంఘం సమావేశానికి హాజరవుతున్న శ్రీ జయప్రకాష్‌కు సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరి ఒక తంతి పంపిస్తూ తెలంగాణా ప్రజలు ఆయనకు హృదయపూర్వకమైన ఆహ్వానమిస్తారని, వాస్తవ పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు ఆయనకు సకల సదుపాయాలు కలించగలవని తెలియజేశారు.

చిన్న రాష్ట్రాల ఏర్పాటువల్ల కాపు అవకాశాలను పరిశీలిస్తానని శ్రీ జయప్రకాష్ తిరుపతిలో చేసిన ప్రకటనపై ప్రజా సమితి వర్గాలు హర్షం వెలిబుచ్చాయి.

కరీంనగర్‌లో ఉద్యోగుల సదస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 25—తెలంగాణా ఉద్యోగుల ప్రథమ సదస్సు కరీంనగర్‌లో జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ ఎ. వి. సచ్చిదానంద్ అధ్యక్షతన నిన్న జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఆర్. బి. మూలి, ఉపాధ్యక్షులు శ్రీ చంద్ర ప్రభాకర్, మహబూబ్ సిద్దికి, హరి పటవుడు ఈ సదస్సులో ప్రసంగిస్తూ ఉద్యోగులు ఒక శ్రాటపై నిలవాలని, ఆందోళనను కొనసాగించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు వల్లనే జరగగలదని వారు వక్కాణించారు.

కోదంగల్‌లో తెలంగాణా ప్రజల, విద్యార్థుల సదస్సు

మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ గ్రామంలో తెలంగాణా ప్రజల, విద్యార్థుల సదస్సు శ్రీ వి. ఎల్. భగవంతరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

తెలంగాణా ప్రజలను ప్రసంగిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దామోదర రెడ్డి ప్రసంగించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన కోరారు.

ఏమ్మట, ప్రజాసమితి కొడంగల్ శాఖ అధ్యక్షులుగా శ్రీ డి. బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. శ్రీపతిరావు ఎన్నికైనారు.

వర్కాల్ పంచాయతీ తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 25— వరంగల్ జిల్లాలోని వర్కాల్ పంచాయతీ ప్రత్యేక తెలంగాణా కొర్కెను సమర్థిస్తూ తీర్మానించింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కె. రామచంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. మితి ఉపాధ్యక్షులు శ్రీ కె. నరసింహా రెడ్డి మాట్లాడారు.

శ్రీ ఎ. రఘురాములు, శ్రీ అమోస్ విడుదలకై బొగ్గుగనుల మజ్దూర్ సంఘ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 25— కొత్తగూడెం వద్ద మొన్న ఇక్కడ జరిగిన కాలరీ మజ్దూర్ సంఘాల సమావేశంలో శ్రీ ఎ. రఘు రాములు, శ్రీ కె. అమోస్ తదితర నిర్బంధితు లందరిని తక్షణమే విడుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

తెలంగాణా ఉద్యోగి సంఘాల సామూహిక సమావేశం: ఏప్రిల్ 30 న ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 25— ముల్కీ నిబంధనల పునరుద్ధరణ, ఉన్నతాధికార సంఘం రద్దుకు, అరెస్టయిన ఉద్యోగుల విడుదల మొదలైన తమ అభ్యర్థనల సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం తెలంగాణా ఉద్యోగులకు చెందిన నాలుగు సంఘాల సామూహిక సమావేశం ఈ నెల 30 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది.

చెరియాలవద్ద పోలీసు కాల్పులపై న్యాయ విచారణ: జిల్లా కలెక్టర్ ఉత్తరువు

వరంగల్, ఏప్రిల్ 26 — జనగామ తాలూకాలోని చరియాలవద్ద జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరుపవలసిందిగా జిల్లా రెవిన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పోలీసు కాల్పులలో ఇద్దరు చనిపోయారు మరి ఇరువురు గాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 25— ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార సంఘం ఎన్నికలు మే 12 వ తేదీన జరగబోతున్నవని. అందులో అధిక సంఖ్యాకులుగా వున్న ఆంధ్ర ప్రాంతం పట్టుల మద్దతుతో అధ్యక్ష పదవి కోసం శ్రీ కాసు వెంగళ్ రెడ్డి యత్నిస్తున్నారని పేర్కొంటూ, అంధ్రుడు పెత్తనానికి వ్యక్తి చెప్పడానికి తెలంగాణా వారు సిద్ధంకావాలని ఆయన అన్నారు.

చెన్నూరు పంచాయతీ తీర్మానం

ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేయాలని కోరుతూ అదిలాబాద్ జిల్లాలోని చెన్నూరు పంచాయతీ నిన్న ఏకగ్రీవంగా తీర్మానించింది.

సర్పంచ్ శ్రీ రామచంద్రరావు అధ్యక్షతన 19 వ తేదీన జరిగిన పంచాయతీ సమావేశంలో ఈ తీర్మానాన్ని శ్రీ విశ్వనాథం ప్రతిపాదించగా శ్రీ శంకరరావు బలపరిచారు.

సెక్రటేరియట్ వద్ద అయిదుగురు బాలుర అరెస్టు

ప్రత్యేక తెలంగాణాకు మద్దతుగా ధరణ జరుపుతున్నందున

హైదరాబాద్, ఏప్రిల్ 25— ప్రత్యేక తెలంగాణా కోర్కెకు మద్దతుగా ఇక్కడ పబ్లిక్ గార్డెన్స్ వద్ద ధరణ జరుపుతున్న అయిదుగురు బాలురను నేటి ఉదయం అరెస్టు చేశారు.

పోలీసు వ్యాన్‌లో కొనిపోయేటప్పుడు కూడా ఈ బాలురు తెలంగాణా లేకే రహేంగే (తెలంగాణా సాధించి తీర్తాం)" అంటూ నినాదాలు చేస్తూనే వున్నారు

ఇది ఇలా వుండగా, హైదరాబాద్ స్థానిక పబ్లిక్ సంఘం విమోచన దినోత్సవం సందర్భంగా తమ ఒకే ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రభాకర రెడ్డిని ఓడించి ఎన్నికైన శ్రీ వెంకట్రామారెడ్డి గౌరవార్థం ఉరేగింపు జరిపేందుకు తెలంగాణా ప్రజా సమితి వాలంటీర్లకు పోలీసులు నేడు అనుమతి ఇచ్చారు.

ఏప్రిల్ 15న హాజరైన ఉద్యోగులకు బోనస్

ఉత్తర్వులు రద్దుచేయవలసిందిగా ఎస్. ఎల్. ఎస్. చారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25—ఏప్రిల్ 15వ తేదీన ఆఫీసులకు హాజరైన ఉద్యోగులకు ఏడేయుతాయుతమైన బోనస్‌ను చెల్లించాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయం వల్ల తెలంగాణా ఎస్. టి ఓ ల సంఘం నిన్న తన ప్రగాఢ విచారాన్ని వ్యక్తపరచింది.

ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన జరిపి, అధికారి, ఉద్యోగుల మధ్య పక్షపాతంధోరణి నిర్వహణ దృష్ట్యా, ఒక మంచి సంప్రదాయాన్ని నెలకొల్పేందుకై ఉత్తర్వులను రద్దుచేయవలసిందిగా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. ఎస్. చారి అభ్యర్థించారు.

"పరేయులైన స్వేహితులు" ప్రభుత్వం ఇచ్చే ఈ బోనస్‌కు అంగీకరించవలదని ఆయన విజ్ఞప్తిచేశారు.

భోపాల్, ఏప్రిల్ 25— మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నిరాయనింగ్ శిరోడియా రాజ్యసభకు ఎన్నికయారు.

డాక్టర్ బాబ్‌బండ్ ఖాదిల్ మృతివల్ల ఏర్పడిన ఖాళీకి జరిగిన ఉప ఎన్నికలో శ్రీ శిరోడియాకు 187 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి శ్రీ రామేశ్వర్ అగ్నిహోత్రకు 18 ఓట్లు మాత్రం లభించాయి.

తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలు

ప్రథమదశ ప్రశాంతంగా పరిసమాప్తి

మద్రాసు, ఏప్రిల్ 25—తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలు నిన్న ప్రారంభమైనాయి. చాల అల్పమైన సంఘటనలు జరిగాయి. అయితే ఎన్నికల ప్రథమ దశ ప్రశాంతంగానే పరిసమాప్తమైందని చెప్పవచ్చును.

రామనాథపురం జిల్లా కర్నైకుడిలో ఒక డి. యం. కె అభ్యర్థిపై ఒక ప్రత్యర్థిపై దాడి జరిపి గాయపరచడాన్ని తెలుస్తున్నది. అతనిని అరెస్టు చేశారు.

తంజావూరు నుంచి వచ్చిన వార్తల ప్రకారం రెండు వార్డులలో అరుగురు కాంగ్రెసు కార్యకర్తలపై దాడులు జరిగాయి.

కోయంబత్తూరు జిల్లాలోని దారాపురంలో ఒకరిని, రామనాథపురం జిల్లాలోని విరుదునగరిలో నలుగురిని మారుపేర్లతో తిరుగుతున్నారన్న ఆరోపణపై నిర్బంధంలోకి తీసుకొన్నారు.

వెల్లూరులో చెదురుమదురుగా మస్టీయుద్ధాలు జరిగినట్లు తెలుస్తున్నది అయితే పోలీసులు పరిస్థితిని అదుపులో కి తెచ్చారు.

రాష్ట్రంలోని 84 మున్సిపాలిటీలలోను 84 పురపాలక సంఘాలకు నిన్న ఎన్నికలు జరిగాయి.

రెండవ దశ ఎన్నికలు 28న జరుగుతాయి. అప్పుడు 39 మున్సిపాల్టీలు పాల్గొంటాయి

రిట దరఖాస్తులు, అప్పీళ్ళు హైకోర్టులో వున్నందువల్ల పదకొండు మున్సిపాల్టీలకు ఎన్నికలు జరగడంలేదు.

ఎన్నికలు జరిగిన 84 పురపాలక సంఘాలలోను 2417 అభ్యర్థులు పాల్గొన్నారు. వీరి నుంచి 852 మంది పట్టణ ఎన్నిక కావాలి. పోటీ లేకుండా 23 మంది ఎన్నికైనారు.

మున్సిపాలిలో కాంగ్రెసు బలం ప్రస్తుతం ఎక్కువగానే వుంది. డి. ఎం. కె. కు కాంగ్రెసుకన్న పది కార్పొరేట్లలో బలం తక్కువగా వుంది ఇప్పుడు ఆ రెండిటిమధ్య బలాబలాలు తేలాలి.

కేరళ సముద్ర తీరంలో పెద్ద తిమింగలం

కొచ్చిన్, ఏప్రిల్ 25— కేరళ తీర ప్రాంతంలో, మంగళూరు—కోజికోడ్ నౌకాయాన మార్గంలో నిన్న ఒక బ్రిటిష్ రవాణా నౌక బ్రహ్మాండమైన తిమింగలాన్ని చూచింది. పీటపై తేలుతూ వుంటగా దీన్ని ఆ బ్రిటిష్ నౌక చూచినట్టు నౌకా కేంద్ర అధికారులకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

వర్గీకృత ప్రకటనలు

వేలం నోటీసు

శ్రీరామ ఫైనాన్స్ కార్పొరేషన్

A. P. V. 7666. రిజిస్ట్రేషను నెంబరు కలిగిన డాడ్జి 1967 మోడలు గిర్ కండిషనర్ వున్న బస్సును 2.5.69 తేదీ శుక్రవారం 5 గంటలకు మా విశాఖపట్నం ఆఫీసు వద్ద వేలము వేయబడును. పాడుకొనుచున్నవారు వాట ప్రారంభము నకు ముందుగా రు 100/- ధరావత్తు కటవలెను. పాట ఖాయపరిచినయెడల పాట మొత్తములో ¼ వంతు ఆ రోజున జమ కట్టి, మిగిలిన సొమ్మును 48 గంటలలో చెల్లించి, బండిని దిరివరి తీసుకొనవలెను. ఏ కారణముచేతనైనను మిగిలిన సొమ్ము చెల్లింపలేకపోయిన యెడల కట్టిన సొమ్ము యావత్తు నష్టపోవుదురు. బండిని మా ఆఫీసు వద్ద మా ఆఫీసు పని వేళయు వేళలో చూచుకొనవచ్చును.

మేనేజింగ్ పార్టనరుచారికి వేలము జాయ వరచుటకుగాని, రద్దుపరచుటకుగాని సర్వ హక్కులు గలవు మేనేజింగ్ పార్టనర్, న్యూ కాలనీ, విశాఖపట్నం-4.

ప్రకటన

శ్రీకాళహస్తి మునిసిపాలిటీ, చిత్తూరుజిల్లా

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయుటమేమనగా గవర్నమెంటు మెమొరాండం నెం. 6103-II 1/65-23 M.A. తేదీ 11-6-68 పురపాలక శాఖ కార్యదర్శి మునిసిపల్ కౌన్సిలువారు ఇచ్చిన తీర్మానం నెం. 408 తేదీ 14-2-69 లో 1961 సం॥రపు ఆంధ్ర మునిసిపాలిటీల చట్టపు షెడ్యూలు 9 రూలు 12 నందు రింది సవరణ కాబడిన 1920వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టము సెక్షను 81 (4) మరియు 1961 సం॥ లాండ్ రెవిన్యూ (enhancement) చట్టపు సెక్షను 2ను ఆధారముగా తిరుపతి యీ దిగువన పదహరించిన ప్రకారము శ్రీకాళహస్తి మునిసిపల్ పరిహద్దులలో (ఏరియా) నున్న కేవలము వ్యవసాయమునకే ఉపయోగించు భూములపై 1-4-69 నుంచి ఆస్తి పన్ను విధించుటకు తీర్మానించియున్నారు.

1-4-69నుంచి సదరు పన్నును విధించడానికి కౌన్సిలు చేసిన ప్రతిపాదనను 31-3-69 తేదీగల జి. ఓ. ఎమ్ ఎస్ నెం. 307 ఎమ్. ఎ. ఇత్యాదిలో ప్రభుత్వం ఆమోదించియున్నది.

పన్ను వివరము

వ్యవసాయమునకు మాత్రమే ఉపయోగించబడు భూములపై ఆస్తి పన్ను: ప్రభుత్వమునకు చెల్లించు భూమిశిస్తు ప్రతిఒక్క రూపాయిపై 0-01 (ఒక్క పైసా) చొప్పున ప్రతి అర్థసంవత్సరమునకు విధించబడును

ఈ ప్రకటన ప్రచురించిన తేదీ లగాయతు 1 మాసములోగా యీ పన్ను విధింపు విషయములో అక్షేపణలు, అభ్యంతరము వున్నయెడల మునిసిపల్ సెక్రటరీ వారికి లిఖితపూర్వకముగా దాఖలు చేయవలెను. పక్షంలో రావి అక్షేపణలు, అభ్యంతరములు తోసివేయబడును.

పరా: పై కనుపరచిన పన్నుకు అదనముగా నెమ్మలు యితర పన్నులు మరియు సర్చార్జి దఫరీత్యా ఆస్తి పన్ను భారముగా విధించబడును.

(సం) కె ఆంజనేయులు,
22-4-69. కార్యదర్శి.

కాలజ్ఞాన తత్వాలు--12

"అన్ని దారులలో ఏ దారి గొప్ప, బ్రహ్మంగారూ!"
"అన్ని దారులలో పెదదారి గొప్ప, సిద్ధయ్యగారూ!"

(రేపటినుంచి "బ్రహ్మంగారి తత్వాలు")

జి-11 గల సింథాల్
యిప్పుడు
ఎక్కువ సువాసన
సమృద్ధియైన నురుగును యిస్తుంది

మీకు లాభసాటిగా ఉండేలా
రెండు సైజులలో లభిస్తోంది

ఈ క్రొత్త, మీడియం రకపు సింథాల్ మీరు కొనగలిగే ధరలో లభిస్తోంది. ఈ సబ్బులో ఒక ధర తప్ప తక్కినవన్నీ ఎక్కువే. ఎక్కువ సువాసన—అహ్లాద కరముగా దాం సేపు నిలిచి ఉంటుంది. ఎక్కువ నురుగు—మృదువుగా, సమృద్ధిగా ఉంటుంది. ఒక్క సింథాల్ లోనే గల, పొడిలేని జి-11 మిశ్రమాన్ని రోజంతా హాయిగా ఉంచుతుంది.

CINTHOL

INTERPUBLICITAS LTD.

మాజీ సంస్థానాధీశుల ప్రీవీపర్సుల రద్దుకు బిల్లు

పరివర్తనదశలో అలవెన్సులను చెల్లించనున్నట్టు కాంగ్రెసువర్కింగ్ కమిటీకి హోంమంత్రి నివేదిక

నెరిమేళ్ళ నగర్, ఏప్రిల్ 24 —

మాజీ సంస్థానాధీశుల ప్రీవీపర్సుల రద్దుకు, దానిస్థానే పరివర్తన దశలో అలవెన్సుల చెల్లింపుకు బిల్లును రూపొందించే సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రీవీపర్సులతోపాటు మాజీ సంస్థానాధీశులకున్నవన్నీ ప్రత్యేకపద్దుపాయాలలో పిక్కింటిని కూడా రద్దుచేయాలని జరగాలని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవన్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పించిన నివేదికలో వెల్లడించాడు.

1967 జూన్‌లో ఏ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానం దృష్ట్యా ప్రీవీపర్సులను రద్దు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం గైకొనవన్న శ్రీ చవన్ తెలిపాడు.

ప్రభుత్వం నిర్ణయం అమలుకు మార్గాలను అన్వేషించే నిమిత్తం మాజీ సంస్థానాధీశులతో సంప్రతింపులు జరిపినట్టు ఆయన తెలిపాడు.

మాజీ సంస్థానాధీశులతో తాను, ఉప ప్రధాని సంప్రతింపులు జరుపగలమని కూడా శ్రీ చవన్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో వెల్లడించాడు.

ఆహారధాన్యాల సేకరణ : శ్రీ జగ్‌జీవన్ రామ్ వివరణ

ఆహార ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్, పంపిణీలో ప్రభుత్వ రంగంలోని సంస్థలు హెచ్చు పాత్రను స్వీకరించగలవని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పించిన నివేదికలో సూచించాడు.

ఆహారధాన్యాల పంపిణీకి జాతీయ విధానం

రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

నెరిమేళ్ళనగర్, ఏప్రిల్ 24— ఆహారధాన్యాలను ప్రజలకు, ముఖ్యంగా సమాజంలోని బలహీనవర్గాలకు నందింపజేసే నిమిత్తం జాతీయ విధానాన్ని రూపొందించాలని, ఆహారవస్తువహకార సంస్థలను ఈకార్యక్రమంకోసం పూర్తిగా వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సూచించాడు.

పది అంశాల కార్యక్రమం అమలు గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పించిన "నోట్"లో ఆయన ఈ సూచన చేశాడు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అత్యవసర వస్తువులను చౌకధరలకు అందించేందుకుగాను వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించాడు. ఈ పథకం సమర్థవంతంగా పనిచేసేందుకు రాష్ట్రంలో ఉత్పత్తి పరిశ్రమలను, సహకార రంగంలో విస్తృతంగా ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించాడు.

1975 నాటికి మొత్తం సమాజం కనీస అవసరాలు ఏర్పాటు చేసేటట్టుగా తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ రెడ్డి సూచించాడు. అందుకు మొదటి చర్యగా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం ఇతర సౌకర్యాలు అందించేందుకు దశలవారీ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించాలని కూడా సూచించాడు.

వస్త్ర పరిశ్రమ అదాయం, ఆస్తులపై పరిమితులు విధించాల్సిన అవసరం ఉందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశాడు.

గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని వారికి ఉద్యోగ వసతి కల్పించాలని కూడా ఆయన సూచించాడు.

అనేక రాష్ట్రాలలో చేసిన కొలుదారీ చట్టాల విషయం ప్రస్తావించి, కొన్ని విషయాలలో అవి సమర్థవంతంగా అమలు జరపబడలేదని, ఆ చట్టాల అమలు మత్వరితం చేయాలని శ్రీ రెడ్డి ఆ "నోట్"లో తెలియజేశాడు.

వ్యక్తి హామీపై వ్యవసాయ కూలీకి పరపతి లభ్యమయ్యేటట్టు చూడాలని, కనీస వేతన చట్టం మరింత గట్టిగా అమలు జరపాలని ఆయన సూచించాడు.

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కలిగించాలన్నాడు.

విషయనిర్ణాయకసంఘం ఎజెండా

రేపు ప్రారంభంకానున్న విషయ నిర్ణాయక సంఘం అంతకుముందురోజు ఏ. ఐ. సి. సి. సమావేశం ఎజెండాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు సిద్ధం చేసింది.

ఏ. ఐ. సి. సి. గత సంవత్సరంలో పార్టీ కార్యకలాపాలపై ప్రధాన కార్యదర్శుల నివేదికను పరిశీలించి, చర్చిస్తుంది.

విషయనిర్ణాయకసంఘం ఆర్థిక, సాంఘిక, కార్యక్రమాలు, పార్టీ పునర్వ్యవస్థీకరణ విషయాలను, రాజకీయ ఆర్థిక పరిస్థితిని పరిశీలించి, బృందాలుగా చర్చిస్తుంది.

సాంఘిక, ఆర్థిక విధానాలపై చర్చలు జరిపే బృందానికి ప్రధానికి బదులు ఉప ప్రధాని జగజీవన్ రామ్ నాయకత్వం వహించగలరని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

నాగభూమి సరిహద్దులో చైనా ఒత్తిడి

హెచ్చవచ్చునని థాయిలాండ్ విదేశాంగ మంత్రి హెచ్చరిక

బాంకాక్, ఏప్రిల్ 24 — లావోస్‌ను ఇప్పుడు చైనా, ఉత్తర వియత్నాంలు విభజించుకొన్నాయని థాయిలాండ్ విదేశాంగ మంత్రి తనాట్ కోమాన్ అన్నాడు.

లండన్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం వెల్లడించాడు.

ఉత్తర లావోస్‌లో చైనా రహదారులు ఇందుకు నిదర్శనమని ఆయన అన్నాడు.

ఇండియాలోని నాగభూమి, బర్మా సరిహద్దులో కూడా చైనా ఒత్తిడి పెరగగలదని ఆయన అన్నాడు.

కంబోడియాలో వున్న 60 వేలమంది ఉత్తర వియత్నాం సైనికదళాలను కంబోడియాయేతరులకు సంబంధించిన కూడా ఆయన అన్నాడు.

చెనిస్ కమ్యూనిస్టుపార్టీ తొమ్మిదవ కాంగ్రెస్

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 2 — చైనీస్ కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ కాంగ్రెస్ పీకింగ్‌లో నేడు ముగిసినట్టు పీకింగ్ రేడియో ప్రకటించింది.

నేటి అర్ధరాత్రి జరిగిన ప్రసారంలో ఈ ప్రకటన చేశారు.

ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రారంభమైన సమావేశం ఏప్రిల్ 24న ముగిసింది.

రాష్ట్రాల పునర్నిర్మాణానికి రెండవ కమిషన్ ఏర్పాటు

భారతీయ జనసంఘం కార్యవర్గ తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 24—

ప్రాంతీయ అసమానతలను తొలగించి, మహోత్కృష్టమైన జాతీయ సమైక్యత, భద్రతా లక్ష్యాలకు, ప్రాంతీయ అవసరాలకు మధ్య సమన్వయాన్ని సాధించడానికి వీలుగా రాష్ట్రాల వ్యవస్థలో తగు మార్పులు చేసే నిమిత్తం మరొక కమిషన్‌ను నియమించాలని నేడు భారతీయ జనసంఘం కార్యవర్గం కోరింది.

దేశీయ వ్యవహారాలపై పార్టీ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ఈ విషయం వెల్లడైంది.

కమిషన్ నిర్ణయాలు అందరికీ కోర్కెగా కావాలని, వాటిని మార్చే హక్కు ప్రభుత్వానికి కూడా వుండరాదని తీర్మానం కోరుతున్నది.

అనిశ్చితంగా వున్న సరిహద్దు వివాదాలన్నిటిని కూడా కమిషన్‌కు నివేదించాలని తీర్మానం సూచించింది.

కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఉత్పన్నమైన సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి సలహా నిచ్చేనిమిత్తం రాజ్యాంగంలోని 263వ సూత్రం ప్రకారం అంతరాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని కూడా ఆ సంఘం కోరింది.

కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్యగల ఆర్థిక సంబంధాల గురించి సౌకర్యంగా సమీక్షించి, నివేదికా పూర్వకమైన గ్రాంట్లు మంచి కంటె పట్ట సమ్మతమైన పేటాయింపుల మంచి రాష్ట్రాలు ఎక్కువగా విడులను పొందడానికి వీలుగా అదాయం పన్నుల పునర్వ్యవస్థీకరించాలని అది విజ్ఞప్తి చేసింది.

భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ పత్రికా విలేకరులకు పార్టీ తీర్మానాన్ని గురించి సంక్షిప్తంగా తెలియపరుస్తూ, మన్నికత్వం, సరిపాలనా సౌలభ్యం దృష్ట్యా పెద్ద రాష్ట్రాలు ఏర్పడాలని తమ పార్టీ అభిలషిస్తున్నట్టు తెలిపాడు.

కమిషన్ నివేదికలో విన్నవిప్రాయాలు వెల్లడైన పక్షంలో మెజారిటీ సిఫారసులను అంగీకరించాలని ఆయన అన్నాడు.

అట్టి సిఫారసులను అవార్డుగా పరిగణించాలి. లేకపోతే ఏ సమస్య అంతు పొంతూ లేకుండా పోగలదని ఆయన చెప్పాడు.

ప్రాంతీయ అసమానతలు ప్రత్యేక రాష్ట్ర వాదానికి కొత్త రాష్ట్ర నిర్మాణ కాంక్షను ప్రోత్సహిస్తున్నవని ఆయన పేర్కొన్నాడు.

కేంద్ర ప్రభుత్వాధికారాన్ని సన్నగిల్ల జేయడాన్ని తమ పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పాడు.

ప్రస్తుత పరిస్థితికి తగినన్ని అధికారాలు లేకపోవడం కారణం కాదని, ఉన్న అధికారాలను ఉత్తమ పద్ధతిలో వినియోగించకపోవడం ఇబ్బందులకు దారి తీస్తున్నదని ఆయన అన్నాడు.

కాంగ్రెసేతర సంస్థలతో పార్టీ సభ్యుల సంబంధాలు

పి. సి. సి. అధిపతుల సమావేశంలో విమర్శ

క్రమశిక్షణ అమలుకు చర్యలు గైకొనాలని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

కాంగ్రెసుకు వ్యతిరేకమైన వర్గాలతోను, ఇతర సంస్థలతోను కాంగ్రెసువాదులు సంబంధాలు కలిగివుండడం పట్ల ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు నేడు వైముఖ్యం ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంలో "యంగ్‌బర్క్స్" కార్యకలాపాలపై ముఖ్యంగా చర్చ జరిగింది.

పార్టీ క్రమశిక్షణను అచ్చితంగా అమలు జరపాలని వారు కోరారు.

ప్రజాస్వామ్య సోషలిజం లక్ష్యంగా కాంగ్రెసు నిర్ణయించిందని, అయితే కొంతమంది కాంగ్రెసు వాదులు "తాము సోషలిను కాంగ్రెసువాదులము" అని చెప్పుకుంటున్నారని, మిగిలినవారు అందుకు భిన్నమైనవారనే అనవిందను మోపుతున్నారని ఈ సమావేశంలో మాట్లాడిన కొందరు విమర్శించారు.

"యంగ్‌బర్క్స్" సదస్సును గురించి ఎవరూ ప్రస్తావించలేదు.

ప్రతిపక్షాల సమన్వయాలను స్వీకరించి సంయమన శ్రీ చంద్రశేఖర్‌ను తీవ్రంగా విమర్శించాడు.

కొన్ని పార్టీలు, వివిధ సంఘాలు, వేదికల ద్వారా కాంగ్రెసు సంస్థలకి చొరబడడానికి ప్రయత్నిస్తున్నాయని, అందుచేత అప్రమత్తతతో వ్యవహరించాలని ఈ సమావేశంలో హెచ్చరించారు.

పార్టీ ఆమోదించిన పని సూత్రాల పథకం అమలుకు పార్టీపైన, ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావడానికి అభ్యంతరంలేని పార్టీ అధికార ప్రతినిధి వివరించాడు. పార్టీలో వివిధ స్థాయిలలోవున్న వేదికలద్వారా అట్టి ఒత్తిడిని తీసుకురావాలని అన్నాడు.

గుంతకల్లులో అగ్నిప్రమాదం

ఏడు గుడిసెలు దగ్ధం

గుంతకల్లు, ఏప్రిల్ 25— 20 వ తేదీన ఇక్కడ అయిదవ వార్డులో అగ్ని ప్రమాదం జరిగి ఏడు గుడిసెలు బూడిదపాలైనవి, మరి రెండు గుడిసెలకు నష్టం వాటిల్లింది. మొత్తం అయిదవేల రూపాయల విలువచేసే ఆస్తి నష్టమైంది.

నీళ్ళు లేని కారణంగా అగ్నిమాపక దళంవారు పకాలంలో మంటలను ఆర్పలేక పోయారు.

రెవిన్యూ డివిజనల్ అధికారి అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించాడు.

కేరళ మంత్రివర్గం సమావేశం

త్రివేంద్రం, ఏప్రిల్ 24— కేరళ బహుళ సంపర్క ప్రభుత్వంలోని ఇద్దరు మితవాద కమ్యూనిస్టు పార్టీ మంత్రులు నేడు జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరు కాలేదు.

మితవాద కమ్యూనిస్టు పార్టీపై మార్క్సిస్టు పార్టీ దాడికి ఉపక్రమించిన మంత్రులు హాజరు కాలేదని తెలుస్తున్నది.

గురునానాంసింగ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

అసెంబ్లీలోని కాంగ్రెస్ పార్టీ నోటీసు

చండీగఢ్, ఏప్రిల్ 24— గురునానాంసింగ్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా పంజాబు విధాన సభలోని కాంగ్రెసు ప్రతిపక్షం రెండు అవిశ్వాస తీర్మానాలకు నోటీసులు ఇచ్చింది.

104 సభ్యులుగల సభలో కాంగ్రెసు పార్టీ బలం 34.

ఒక తీర్మానం కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ ఉపనాయకుడు శ్రీ రత్నసింగ్, ఉక్కాసింగ్ పేర్లతో వున్నది, మరొక తీర్మానం శ్రీయుతులు రామ్‌సింగ్, సంతోష్‌సింగ్ పేరులతోవున్నది.

మైనారిటీ హౌసింగ్‌బోర్డు తలపెట్టిన మూడుకోట్ల దిబెంచరు బుణానికి మంత్రిమండలి అనుమతినిచ్చినట్టు వెంగళరావు వార్త.

సమస్యల పరిష్కారానికి తీవ్ర కృషి అవసరం

డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఉద్బోధ

గౌహతి, ఏప్రిల్ 25— ఏ సమస్యను పరిష్కరించడానికయినా సంయమనంతో ఆలోచించి జాగ్రత్తగా వివేకంతోను, తీవ్ర కృషి చేయాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ విద్యార్థులకు సూచించాడు.

గౌహతి యూనివర్సిటీలో మహాత్మాగాంధి విదేశీ ప్రొఫెసర్షిప్‌కు ప్రారంభోత్సవం చేస్తూ, విద్యార్థుల ప్రథమ కర్తవ్యం చక్కగా చదువుకొనడమని, క్రమశిక్షణను పెంచుకొనడమని డాక్టర్ హుస్సేన్ ఉద్బోధించాడు.

"హింస సమస్యను పరిష్కరించకూడదని విద్యార్థులు గుర్తుంచుకోవాలి" అని ఆయన చెప్పాడు.

ప్రతి వ్యక్తి తనకుతానుగా ప్రత్యేకంగా వుండాలని కోరుకుంటే జాతి పురోగమించజాలదని ఆయన అన్నాడు.

మారుతున్న దేశస్థితి

[1 వ పేజీ తరువాయి]

పనకుడు చూసించేటట్టుగా వుండాలని, అంతేకాక ప్రదేశీయమైనదిగా వుండాలని సూచిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించాడు.

ప్రతినిధుల పథకు శ్రీ దాజ్‌పాయ్ అధ్యక్షత వహించాడు. కార్యవర్గం రూపొందించిన తీర్మానాన్ని ఒకే ఒక పరవరణతో ఆమోదించాడు. మిగిలిన నాలుగు పరవరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకొన్నాడు.

తీర్మానంపై తర్వ మూడుగంటలకుపైగా కొనసాగింది.

దేశానికి మానవశక్తి ప్రధానం కనుక పుట్టుక నియంత్రణ విధానాన్ని రద్దుచేయాలంటూ ఒక పరవరణను శ్రీ ఎస్. శక్తి ప్రతిపాదించాడు.

నిరుద్యోగులకు భద్రత ఇవ్వాలంటూ శ్రీ రాజారామ్‌శర్మ ప్రతిపాదించాడు.

దేశ ఆర్థిక పరిస్థితి సమతూకంగా వున్నందువల్ల అటువంటి భద్రతలు చెల్లింపు సాధ్యంకాదని, అయితే ప్రతిపాదన పట్ల సానుభూతి కలదని శ్రీ దాజ్‌పాయ్ డాక్టర్ మహావీర్‌ను అన్నాడు.

భద్రత ప్రణాళికను గురించి డాక్టర్ మహావీర్ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

ప్రణాళిక పనులకు అనుగుణంగా వుండాలిగాని అవసరాలకు అనుగుణంగా వుండరాదని సూచించాడు.

ప్రణాళిక సంఘం విధానాలలో యదార్థ దృష్టి లోపించినదని విమర్శించాడు.

తలకు మించిపోయిన అప్పుల భారాలను నిర్వహించడానికి ఇండియా విదేశ ఋణదాతలకోసం "భిక్షాపాత్ర" అరిచిందని డాక్టర్ మహావీర్ అవహేళనం చేశాడు.

శ్రీ ఎస్. ఎస్. మహాజన్ తీర్మానాన్ని బలపరచాడు.

రాజస్థాన్‌లోను, తమిళనాడులోను జరిగిన పరిణామాలు "విప్లవం" వస్తున్నదని ప్రభుత్వం పేర్కొంటున్నదని, మూడు ప్రణాళికలు అమలు జరిగినా దేశంలో వందలాది గ్రామాలకు విద్యుదీపం లేదని ఆయన అన్నాడు.

శ్రీ విజయకుమార్ మల్హోత్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులే ప్రణాళికను విమర్శిస్తున్నప్పుడు ప్రజలకు అవకాశ ఎలా వుంటుందని అన్నాడు.

కాంగ్రెస్ ప్రతిష్ఠ తగ్గుదల

కాంగ్రెస్‌వాదులు జాతీయ సదస్సు తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— వరిదాబాద్ కాంగ్రెస్ మహాసభ సందర్భంగా ఇక్కడ జరిగిన కాంగ్రెసువాదుల జాతీయ సదస్సులో సంస్థ ప్రతిష్ఠ, గౌరవం తరిగిపోతున్నందుకు ఆందోళన వెలిబుచ్చారు.

కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ, పని అంగాల కార్యక్రమం అమలు విషయంలో రెండు తీర్మానాలు చేస్తూ సదస్సు 1967 జనరల్ ఎన్నికలలోను, మధ్యంతర ఎన్నికలలోను కాంగ్రెసు పైపల్యానికి కారణం ముఖ్యమైన విధానాలను అమలు జరపకపోవడమేనని అభిప్రాయం వ్యక్తపరచారు.

దేశంలోని అర్థికసమస్యలవల్ల కాంగ్రెస్ పార్టీ విధానం అసంపూర్తిగావుంది ప్రజలలో విశ్వాసాన్ని రేకెత్తించిందని పేర్కొన్నారు.

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు

పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— కేంద్రం-రాష్ట్రాల సంబంధాలను గురించి పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలన ప్రారంభించింది.

పరిపాలనా సంస్కరణల సంఘం నేడు ఎస్. ఎస్. ఏ. నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీల అభిప్రాయాలను సేకరించింది.

రెండు మూడు నెలలలో ఈ సమస్యపై నివేదిక పూర్తికాగలదు.

వియత్నాం శాంతి చర్చలు

మిలిటరీ, రాజకీయ సమస్యపై సంప్రతింపులకు అమెరికా సంసిద్ధత

సాయిగాన్, ఏప్రిల్ 24— వియత్నాం శాంతి సంధానంలో రాజకీయ, సైనిక సమస్యలను ఒకేసారి చర్చించడానికి అమెరికా తన సంసిద్ధతను వెలిబుచ్చింది.

అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు హెన్రీ కాబట్ లాడ్జి సమస్య పరిష్కారానికి రాజకీయ, సైనిక విధానాలపై చర్చించకపోవడానికి తమకు కారణాలు కనబడడం లేదని అన్నాడు.

దక్షిణ వియత్నాం రాజకీయ భవిష్యత్తు గురించి మాట్లాడడానికి ముందు సైనిక సమస్యను గురించి చర్చించాలన్న తన ప్రతిపాదనకు అమెరికా పదలుకున్నట్టు లాడ్జి ప్రకటనలవల్ల తెలుస్తున్నది.

ఉత్తర, దక్షిణ కొరియా దళాల కాల్పులు

సియోల్, ఏప్రిల్ 24— కొరియా నిస్సైనిక మండలం వద్ద ఉత్తరకొరియా, దక్షిణకొరియా దళాల మధ్య శతఘ్నుల కాల్పులు జరిగాయి.

ఈ కాల్పులు గంటకుపైగా కొనసాగినవి.

గుత్త సంస్థల నిరోధం

ప్రభుత్వం అప్రమత్తతతో వుండగలదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి అహమ్మద్ హామీ

నెరిమేళ్ళ నగర్, ఏప్రిల్ 25—

దేశంలో గుత్తసంస్థల పెరుగుదల అరికట్టే విషయంలో ప్రభుత్వం "అప్రమత్తత"తో ఉన్నదని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సమర్పించిన "నోట్"లో తెలియజేశారు.

గుత్తాధిపత్యధోరణులను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆ "నోట్"లో మంత్రి వివరించాడు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో పారిశ్రామికాభివృద్ధి వేగంగా జరగడం మూలంగా, ఈ అభివృద్ధి, కొద్దిమంది చేతులలో అర్థికాధికారం కేంద్రీకరణను దారితీస్తుందా? అనే ప్రశ్న తరచుగా అడుగుతున్నారని, దానికి ఈ ప్రశ్నను 1980వ సంవత్సరంలో భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పార్లమెంటులో వేశారని ఆయన చెప్పాడు.

అర్థిక సంబంధమైన, వివిధ తరగతుల చర్యలద్వారా అర్థికాధికారం కేంద్రీకరణ జరగకుండా చూడడం ప్రభుత్వ విధానమని శ్రీ అహ్మద్ ఆ "నోట్"లో తెలియజేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా గుత్త సంస్థలను క్రమబద్ధం చేయడం అవసరమైనదని కూడా ఆయన తెలియజేశారు.

గుత్త సంస్థలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ, 1964వ సంవత్సరంలో ప్రైవేటు వ్యక్తుల చేతులలో అర్థికాధికార కేంద్రీకరణ ఏ మేరకు జరిగింది, అందుకు కారణాలు పరిశీలించి కేంద్రీకరణ అరికట్టేందుకు అవసరమైన రద్దుబద్ధ చర్యలు సూచించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సి. దాస్‌గుప్తా అధ్యక్షతన కమిషన్‌ను ప్రభుత్వం నియమించిందని శ్రీ అహ్మద్ తెలియజేశారు.

కమిషన్ నివేదికలో వెలిబుచ్చిన అభిప్రాయాలను పరిశీలించిన తరువాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొన్నదని ఆయన చెప్పాడు.

గ్రామీణ పరిశ్రమల నిర్మాణ కార్యక్రమం 1964-65 సంవత్సరంలో ప్రారంభించబడింది. అందు మూలంగా, పెట్టిన కొన్ని లక్ష్యాలలో చెప్పుకోదగిన విజయాలు సాధించామని మంత్రి తెలియజేశారు. ఇందు కోసం గత ఆర్థిక సంవత్సరాలకాలికి 11.21 కోట్ల రూపాయలు వ్యయం చేసినట్టు కూడా ఆయన తెలియజేశారు.

వరంగల్‌లో పికెటింగ్

(1 వ పేజీ తరువాయి)

శల్యకు రిలో ముగ్గురువిద్యార్థులను విన్న అరెస్టుచేశారు.

పోస్టాఫీసు రికార్డు దహనం

మెదక్ జిల్లా మన్సయ్యపేటలో పోస్టాఫీసులోని రికార్డును కొందరు విద్యార్థులు తగులబెట్టారు.

కాంట్రాక్టర్లకు నష్టం

ప్రస్తుత తెలంగాణా ఆందోళనవలన ఎక్కువగా కంట్రాక్టర్లకు దాదాపు కోటి రూపాయలు నష్టం వాటిల్లినట్టు కంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ జి. లచ్చన్న నేడు వెల్లడించారు.

ఎక్సైజ్ సుంకం వసూలును నిలుపుదలచేయాలని, నష్టపరిహారం యివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకు కాంగ్రెసు పార్టీ నలుగురు అధికసభ్యులు ఎన్నికైనారు.

దేశంలో పెద్దరాష్ట్రాలైన ఆరెంటింటిలో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగినదని ఆయన అన్నాడు.

ఈ రెండు రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలు కొనసాగగలవని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు ఆయన తెలియజేశాడు.

అయితే కొన్ని ప్రాంతాలలో ఎవరు ఆశించని రీతిలో అనూహ్యమైన సంఘటనలు సంభవించినవి కాంగ్రెసు అధ్యక్షుడు అన్నాడు.

మధ్యంతరం ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయంకోసం పార్టీ కార్యకర్తలు మొత్తంమీద సమైక్యంగా పని చేయడం హర్షదాయకమని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నాడు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చినదని తాను నమ్ముతున్నట్టు శ్రీ నిజలింగప్ప పేర్కొంటూ అక్కడ ముందుగా ప్రభుత్వం ఎదిరోవడానికి తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడడానికి కూడా పార్టీల మార్పిడే కారణమని కాంగ్రెసు అధ్యక్షుడు పేర్కొన్నాడు.

మధ్య ప్రదేశ్‌లో ముమ్ముందు ఎట్టి చిక్కులు ఉత్పన్నం కాబోవని, సుస్థిర ప్రభుత్వం కొనసాగగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప పేర్కొన్నాడు.

కార్యదర్శి నివేదికపట్ల సభ్యుల అభ్యంతరం

కాంగ్రెసు అధ్యక్షుని ప్రసంగం అనంతరం కొంతమంది సభ్యులు పార్టీ అక్కౌంట్సు, కార్యదర్శి నివేదికపట్ల పాయింట్స్ అఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

అక్కౌంటన్సు, కార్యదర్శి నివేదికను ఏ. ఐ. సి. సి. ఆమోదించలేదు. ప్రస్తావించడం, పొరపాటున శ్రీ ప్రభుదాస్ పట్వారీ శ్రీ మోహన్ ధారియా, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా వాదించారు.

ఏ. ఐ. సి. సి. విషయ నిర్ణయ సభగా మారడానికి ముందు ఆ నివేదికను సమర్పించడం జరిగినదని, సైక్లోస్టోనులు చెడిపోవడంవల్ల సభ్యులు దాన్ని గమనించి ఉండకపోవచ్చునని శ్రీ నిజలింగప్ప అన్నాడు.

పెర్లాడ్ వల్లదాయి పటేల్ బ్రదర్సు విధుల నుంచి చేసిన తొలగింపు సంబంధించిన వివరాలను అందజేయలేదని శ్రీ పట్వారీ అన్నాడు. ఆ విధిని ఎన్నికలను వినియోగించిన పక్షంలో దాన్ని దురుపయోగం చేసినట్టే కాగలదని ఆయన విమర్శించారు.

దానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప సమాధానం చెబుతూ సభ్యుడు ఉద్దేశంగా వున్నారని, అందువలనే "దుర్వినియోగం" వంటి తీవ్రపదాలను ఉపయోగిస్తున్నారని అన్నాడు. ఈ సమావేశం ముగిసేలోపుగా, దానికి సంబంధించిన వివరాలను అందజేయగలనని ఆయన తెలియజేశాడు.

కొన్ని నివేదికల హిందీ అనువాదాలు తమకు అందలేదని కొంతమంది సభ్యులు విమర్శించగా, నివేదికలు వచ్చిన తర్వాత దాటిని హిందీలో అనువాదించే వ్యవధి లేకపోయినదని అధ్యక్షుడు చెప్పాడు. ఈ సూచనను గుర్తించుకొనగలనని ఆయన అన్నాడు.

కార్యదర్శుల నివేదికను ఇప్పుడు సభకు సమర్పించడం జరిగినదని, దాన్ని ఏ. ఐ. సి. సి. ఆమోదించ వలసిన అవసరంకాని, చర్చించ వలసిన అవసరంకాని లేదని శ్రీ షాదిక్ అలీ వివరించాడు.

ఆ నివేదికలో ఒకభాగానికి అయిన అభ్యంతరం వున్న పక్షం. ఆ విషయాన్ని తెలియజేస్తే దానికి సమాధానమివ్వడం జరుగుతుందని ఆయన వివరించాడు.

కార్యదర్శుల నివేదికను చర్చించాలని పార్టీ పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసు చేసింది. దాన్ని ఉపసంఘం పరిశీలించవలసి వున్నదని శ్రీ షాదిక్ అలీ తెలియజేశారు. ఈ సిఫారసులపై ఉప సంఘం నివేదిక అనేదాకా ఉపయోగానికి అర్థం కాగలదని. దాన్ని వర్కింగ్ కమిటీ పరిశీలించిన తర్వాత, విషయ నిర్ణయ సంఘానికి సమర్పించగలమని శ్రీ షాదిక్ అలీ పేర్కొన్నారు.

శ్రీ చుర్టీ ప్రభృతుల స్మృతికి కాంగ్రెస్ మహాసభ శ్రద్ధాంజలి

నెరిమేళ్ళ నగర్, ఏప్రిల్ 25—

పార్లమెంటు సభ్యులు శ్రీ జోగేష్‌చంద్ర చుర్టీ, మహారాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ వసంతరావుపాటిల్, మహాత్మా గాంధీ కుమారుడు శ్రీ రామ్‌దాస్ గాంధీ వ్యక్తికి సంతాప సూచకంగా 72 వ కాంగ్రెస్ మహాసభలో నేడు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి తమ శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రణాళిక సంఘం వికేంద్రీకరణ

అవకాశం లేదని లోకసభలో ప్రధాని ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

ప్రణాళికావ్యవస్థ వికేంద్రీకరణకు అవకాశాలు లేవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో స్పష్టపరచారు.

ప్రణాళికా సంఘం వద్దపై జరిగిన చర్చకు ప్రధాని జవాబు చెబుతూ, దేశ వనరులు మొత్తం దేశానికి ప్రయోజనకరంగా వినియోగపడే విధంగా చూడడమే ప్రణాళిక లక్ష్యమని అన్నాడు.

ప్రణాళికా సంఘం వద్ద కింద 1.31 కోట్ల వ్యయాన్ని సభవారు ఆమోదించారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా ప్రతిరాష్ట్రం, ప్రతి మంత్రిత్వశాఖ కొంత త్యాగం చేయవలసి వుంటుందని ప్రధాని అన్నాడు.

నార్గవ ప్రణాళిక ముసాయిదాను "వ్యవస్థీకృత ప్రణాళిక"గా ప్రధాని అభివర్ణించారు.

స్వయంసమృద్ధి సాధనకు ప్రణాళికా పథకానిక

పశ్చిమ గోదావరి జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి

ఎంతో అవకాశం వున్నట్టు పెట్టుబడి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడి

ఏలూరులో అయిదురోజులపాటు జరిగే 'వర్క్‌షాపు' ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" వరిపిడి) ఏలూరు, ఏప్రిల్ 24—

వ్యవసాయం అభివృద్ధికి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎంతో అవకాశా లున్నట్టు వ్యవసాయ పెట్టుబడి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. రుద్రమూర్తి పేర్కొన్నారు.

అయిదు రోజులపాటు జరిగే వ్యవసాయ పరిపతి 'వర్క్‌షాపు' నేటికక్కడ ప్రారంభమయింది. జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

ఢిల్లీ, బొంబాయి మున్నగు దూర ప్రాంతాలనుంచి కూడా ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులకు చేసిన పదుపాయాలను శ్రీ రుద్రమూర్తి జిల్లా కలెక్టరను అభినందించారు.

అయిదు రోజుల చర్చలలో వివాదాంశాలను పరిశీలించడం జరిగదని, వాస్తవ పరిస్థితులను రూపొందించే కృషి జరగగలదని ఆయన అన్నారు.

వ్యవసాయరంగానికి అవసరమైన పరపతి పదుపాయాలను కలుగజేయడంలో సహకార రంగానికి, బ్యాంకులకు మధ్య పోటీ వుండదని, అంతేకాని ఒకరి స్థానమరొకరు పదుపాయాలను కల్పించడమనే ప్రశ్న లేదని శ్రీ రుద్రమూర్తి అన్నారు.

వ్యవసాయదారులు, ఇతరసంస్థలనుంచి పద్దిన దరఖాస్తులను వ్యవసాయ పెట్టుబడి సంస్థ పరిశీలించగలదని, గరిష్ట పరిమితిలో సహాయం లభించేందుకు తొడ్పడగలదని ఆయన అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో అల్పుల వంపిణీకి జిల్లా స్థాయిలో సమన్వయ సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

మొత్తం పశ్చిమ గోదావరి జిల్లాలో బి. ఆర్-కి వరి వంగడాన్ని వందింపడానికి 50 కోట్లు అవసరమని ఆయన అన్నారు.

విధుల కొరతమూలంగా వ్యవసాయ పరికాలు దెబ్బతినిపోవని ఆయన అన్నారు.

కొల్లేరు వంటి పరికాలను కూడా తాము రూపొందిస్తామని, అవసరమైన సహాయం అందచేయగలమని ఆయన అన్నారు.

తీరాలలో కడుపుకు గురయ్యే ప్రాంతాలను విపులంగా పరిశీలించారని, అక్కడ మన అవసరాలలో వాడగింట ఒకవంతు తీర్చగల ఆహారధాన్యాల ఉత్పత్తికి అవకాశాలున్నాయని అన్నారు.

అయిదురోజుల వర్క్‌షాపు నిర్వహించే గౌరవం తనకు కలిగినందుకు జిల్లా కలెక్టర్ హర్షం ప్రకటించారు.

రాష్ట్రంలో ఇలాంటి సమావేశం జరగడం ఇదే ప్రథమమని ఆయనఅన్నారు.

జిల్లా అభివృద్ధి సంస్థలను ఏర్పాటుచేయడం ద్వారా మౌలికమైన మార్పులు వచ్చాయని, జిల్లా కలెక్టరుకు అభివృద్ధి పరికాల విషయంలో వివిధ శాఖల అధికారి హోదా పుందని ఆయన అన్నారు.

పెద్ద పరికాలను పశ్చిమ గోదావరి జిల్లాలో చేపట్టినట్లు కలెక్టరు వివరించారు.

పరికాలకు బ్యాంకులు ఆర్థిక సహాయం చేయాలని ఆయన తాత్పర్యించారు.

దాదాపు 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ. ప్రయివేటు వడీ వ్యాపారాన్ని నిషేధించాలని, విదేశీ వాణిజ్యం జాతీయం చేయాలని కోరారు. తక్కువ వడ్డీకి రైతులకు అప్పులు ఇవ్వాలని ఆయన సూచించారు.

వ్యవసాయ పెట్టుబడి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ ఆర్. టి. సైఖేర్ వర్క్‌షాపు ఆశయాలను వివరించారు.

తెలంగాణా ఉద్యమంలో పిల్లల పాత్ర

పెద్దలు నిరోధించలేదని పాదయాత్ర బృందం ప్రతినిధి వివరణ

నల్లగొండ, ఏప్రిల్ 24— గాంధి శతజయంతి ఉత్సవ సందర్భంలో నల్లగొండ జిల్లాలో 40 రోజులపాటు జరిపిన పాదయాత్ర సత్ఫలితాలను ఇచ్చింది.

శ్రీ కె. వైద్యనాథన్ ఈ పాదయాత్రను నిర్వహించారు.

ఈ బృందం కలిసినప్పుడు వందల్లగ్రామాలు పర్యటించింది. మొత్తం 390 కిలో మీటరు నడచారు. 37 వ్రాతాన సమావేశాలు జరిపారు. 8 వేల మందిని పుద్బోధించి ప్రసంగించారు.

పర్యటన అనుభవాలపై బృందం ప్రతినిధి ఒకరు ఇలా అన్నారు:

"ఆంధ్ర, తెలంగాణా విభేదాలు గ్రామీణ ప్రజలను భీతావహులుగా చేశాయి. ప్రదుత్యోగాలు గాని, లేక మరే ఉద్యోగాలు చేస్తున్న ఆంధ్రులు వరస వెళ్ళవలసి వచ్చింది.

"ఏది సంవత్సరాల వయస్సుగల పిల్లలుకూడా ఈ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు వారించేందుకు ప్రయత్నించలేదు.

'బహుశా అందరాంధ్రులలో పెద్దవాళ్ళు సంతోషిస్తూ వుండారు'

పొట్టిపాడులో గాంధీజీ విగ్రహం

శ్రీ దామోదరం సంజీవయ్యచే ఆవిష్కరణ

పొట్టిపాడు, ఏప్రిల్ 25— ఈనెల 20వ తేదీన కోవెలకుంట్ల తాలూకా పొట్టిపాడులో మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండెకంటి వెంకట సుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు. వాయుకులను వుప్పు రథంమీద మంగళ వాయిద్యాలతో పుర వీధులలో ఊరేగించారు.

సభా ప్రారంభికులు కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు రైతు కూలీల పరిస్థితులను వివరించి ప్రస్తుతం విధింపబడ్డ పంచదవన్ను రైతులకు గొడ్డలిపెట్టు కనుక తీసివేయడం మంచిదన్నారు.

కానన శాసనసభ్యులు శ్రీ మాదన్న కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన ప్రగతిని తెలుపుతూ దౌర్జన్య విధానాలను అరికట్టడం మంచిదన్నారు.

కానన సభ్యులు శ్రీ చల్లా సుబ్బారాయుడు దేశం నైతిక పతనం వైపు వయిస్తున్నదని తెలుపుతూ మద్యపాన నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుపరిచి నాయకులు. ప్రభుత్వాధి నేతలు అనుసరించే విధానాన్ని క్రమపరచుకొని మార్గదర్శకులు కావలసిన సమయం ఆసన్నమయినదన్నారు.

కానన మండలి సభ్యులు, కర్నూలుజిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ మదూరు సుబ్బారెడ్డి ప్రాంతీయ అసమానతలు తొలగిపోవలెనన్నారు.

శ్రీ వై. వి. సుబ్బయ్య నాయుడు జాతి, కుల, మత అసమానతలను పాటించరాదని, గ్రామికులకు తగిన విలువ ఇవ్వడం అవసరమని నుడివారు.

శ్రీ డి. సంజీవయ్య తమ ఉపన్యాసంలో రైతు కూలీల సామరస్యం, ధనిక పేదల మధ్య పొంతనం అవసరమని హరిజనులు పేద ప్రజలపట్ల అసురాగంతో రైతులు, వ్యాపారస్థులు జీవించవలెనని తోటి మానవులను మనుషులుగా గుర్తించి జీవించినపుడు మానవ సమాజం పర్తిల్లగలదని అభిభాషించారు.

పొట్టిపాడు పేద ప్రజల పాలిట పెద్దదిగా పేర్గాంచిన యువకులు, పంచాయతీ సర్పంచ్ శ్రీ సరహరి చంద్రశేఖరరెడ్డి వందన సమర్పణం చేశారు.

ఉచితంగా భూసార పరీక్షా సౌకర్యం

విశాఖలో కోరమాండర్ ఎరువుల కంపెనీ సేవ

విశాఖపట్నం, ఏప్రిల్ 25—కోరమాండర్ ఎరువుల కంపెనీ విశాఖపట్టణంలోని పరిశోధనశాలలో ఉచితంగా సాయిల్ టెస్టింగ్ సౌకర్యాలు ఏర్పరచింది.

రైతులు తమ పేర్పపు భూమిని పరీక్ష చేయించుకొని ఎంత ఎరువు వాడవలెనో తెలుసుకొన వచ్చును. వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పుకు తోడ్పడే పనిలో ఇదొకటి.

నెల్లూరులో పాలిటెక్నిక్ వార్షికోత్సవం

నెల్లూరు, ఏప్రిల్ 25—స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వార్షిక వినోదోత్సవంలో ఇటీవల నెల్లూరు అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఎం. వి. ఆర్. కృష్ణ ఇక్కడ ఉపన్యసిస్తూ ఆధునిక ప్రపంచంలో ఇంజనీరు సమాజానికి శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ టి. ఎస్. ఎస్. రాజు ప్రారంభోత్సవం చేస్తూ. ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించి, వారిని విద్యా, సైద్ధాంతిక, సాంస్కృతిక రంగాలలో అభ్యుదయపథాన నడుపవలెనన్నారు.

సభకు దేవస్థానం మాజీ అధికారి శ్రీ గంపా గోపాలరావుఅధ్యక్షత వహిస్తూ. అలిఖితలయిన ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించవలెనని, మానవుని మేధస్సును పెంచి, నీతిని ప్రబోధించే ఉత్తమ వాఙ్మయాలు ప్రచురింపవలెనని అన్నారు.

"సత్యశ్రీ అర్స్" అధ్యక్షులు శ్రీ పట్టెం శ్రీరామచంద్రమూర్తి మహమహోపాధ్యాయులను పరిచయం చేశారు. అర్స్ అధ్యక్షులు శ్రీ దాసరి లక్ష్మీబాబు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ డి. దామోదరం చివరిలో వందన సమర్పణం చేశారు.

అధికారికి వీడ్కోలు

పెద్దాపురం, ఏప్రిల్ 25— అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగా పనిచేసి విరమణ చేసిన శ్రీ గంపా గోపాలరావుకు వీడ్కోలు, ఆయన స్థానంలో ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగా బాధ్యతలను స్వీకరించిన శ్రీ టి. ఎస్. ఎస్. రాజుకు స్వాగతం పలుకుతూ దేవస్థానం ఉద్యోగుల సంఘం వారు ఇటీవల సభను జరిపారు.

దేవస్థానం ఓరియంటల్ హైస్కూల్ హెడ్‌మాస్టరు శ్రీ ఆకెళ్ళ వెంకట్రావు సభకు అధ్యక్షత వహించారు. దేవస్థానం పేష్కారులు శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య ఘనాపాఠి ప్రసంగించారు.

దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ మామిడి కృష్ణమూర్తి తమ ఉద్యోగం స్వాగతం పలికగా. చివరిలో కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. జగన్నాథరావు వందన సమర్పణం చేశారు.



ఢిల్లీలో అఫ్ఘనిస్తాన్ రాజుతో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్

గ్రామోద్యోగుల సమస్య

ఫిబ్రవరిలో జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" వరిపిడి) హైదరాబాద్, ఏప్రిల్ 24—

గ్రామోద్యోగుల నియామకం, వేతనాల సవరింపుకు సంబంధించి ఫిబ్రవరిలో విడుదలచేసిన ఉత్తరువును ఉపసంహరించుకున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

గ్రామరిక్రూటింగ్ సంఘం నెరిపిన్న వివిధ కోరికలపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను రెవిన్యూ కార్యదర్శి కృష్ణస్వామి రావు సాహేబ్ వివరించారు.

ఒక వ్యక్తికా ప్రకటన చేస్తూ ఆయన గ్రామోద్యోగుల పెన్షన్ సౌకర్యాలను ప్రభుత్వం అమోదించినట్టు చెప్పారు.

సర్వీస్ నిబంధనలకు సంబంధించి చట్టబద్ధమైన నిబంధనలు విధింపాలన్న విషయంలో ప్రభుత్వం పెన్షన్ సౌకర్యాలను అమోదించినట్టు ఆయన చెప్పారు, ముసాయిదా నిబంధనలను తదనుగుణంగా సవరిస్తున్నట్టు ఆయన చెప్పారు.

బుణాల దరఖాస్తులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించే గ్రామోద్యోగులకు అదనపు ప్రతిఫలం ఇవ్వాలన్న సమస్యను గురించి ప్రస్తావించి ప్రభుత్వం సూచనలు సక్రమంగా అమలు జరిగేట్లు ప్రభుత్వం చర్యలు గైకొన్నట్టు ఆయన చెప్పారు. రెగ్యులేషన్లు చట్టం క్రింద పని చేస్తున్నందుకు అదనపు ప్రతిఫలం కరణాలకు ఇది వరకే మంజూరు చేశారని ఆయన వివరించారు.

మున్సబులు, ఇతర ఉద్యోగుల విషయం పరిశీలనలో వున్నట్టు ఆయన చెప్పారు.

గ్రామోద్యోగుల కోరికల విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యల దృష్ట్యా గ్రామోద్యోగులు పహాయి విరాకరణ కొనసాగించడం సరికాదని ఆయన అన్నారు.

గ్రామోద్యోగులు తమ ఉద్యమాన్ని విరమించి ప్రభుత్వంతో సహకరించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

ప్రభుత్వం గైకొన్న చర్యల దృష్ట్యా గ్రామోద్యోగులు ఆందోళన విరమించాలని ఇరువురు కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీమతి డి. ఇందిర. ఎస్. ఆర్. ఎ. ఎస్. అన్నవాయులు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా పతందార్ల సంఘం కార్యవర్గం

శ్రీ రామకృష్ణ హుమాన్కర్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమైన తెలంగాణా పతందార్ల సంఘం కార్యవర్గ సమావేశంలో తమ సమస్యలు కొనసాగించాలని నిర్ణయించారు.

తమ కోరికలను తీర్చడానికి ప్రభుత్వం విముఖమైనట్లు వారు పేర్కొన్నారు.

తెలంగాణా ఉద్యోగుల జిల్లా సమస్యలలో పాల్గొనాలని జిల్లాశాఖలకు పతందార్ల సంఘం ఆదేశించింది.

వివాహ మహోత్సవాలు

కాకినాడ, ఏప్రిల్ 25— భూస్వామి శ్రీ కొవ్వలి, శ్రీరామమూర్తి తమ మనుమరాలు, శ్రీ నండూరి కామరాజు కుమార్తె సౌభాగ్యవతి వెంకట రమణమ్మను రాజమండ్రికి చెందిన శ్రీమంతుడు సుబ్బారావు జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి రాజారావుకు ఇచ్చి మొన్న పైండారి సత్రంలో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిపారు.

• • •

పెద్దాపురం, ఏప్రిల్ 25— గోదావరి జిల్లా పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ బళ్ళ పుల్లయరాజు ప్రథమ కుమార్తె సౌభాగ్యవతి జానకి కుమారికి, అదే పట్టణ వాస్తవ్యులు, ప్రముఖ విద్యా వర్తకులు శ్రీ జెటి బంగారయ్య ప్రథమ కుమారుడు చిరంజీవి వీరవెంకట సత్య కృష్ణకు 21 వ తేదీన వైభవోపేతంగా ఇక్కడ వివాహ మహోత్సవం జరిగినది. పలువురు ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

పైనాక, ఏప్రిల్ 25— కైకలూరు తాలూకా పైనాకకు చెందిన కీర్తిశేషులు శ్రీ గుమ్మడి రామకృష్ణయ్య కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరమ్మకు, కపిలేశ్వరపురం వాస్తవ్యులు శ్రీ చిగురుపాటి బసవయ్య కుమారుడు చిరంజీవి రంగయ్య బాబుకు ఇక్కడి శ్రీ పొట్టూరి దుర్గాప్రసాదరావు స్వీయగృహమందు 24వ తేదీ రాత్రి వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది.

పెద్దమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

నంద్యాలలో "కృష్ణా ప్రత్తి" శతాబ్ద్యోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, ఏప్రిల్ 25— స్థానిక సబ్ కలెక్టరు శ్రీ ఆర్. కె ఆర్. గోనెల అధ్యక్షతన శ్రీ నూరనవేని రాజారావు పొందబడ్డ మొన్న "కృష్ణా ప్రత్తి" శతాబ్ద్యోత్సవాన్ని జరిపారు.

సభకు శ్రీ ఆర్. వి. సత్యనారాయణ సాహేబ్ ప్రారంభించారు. సభలో కానన సభ్యులు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి, కానన మండలి సభ్యులు శ్రీ పిచ్చర్తి వెంకట సుబ్బయ్య, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. ఎల్లారెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ జి. వెంకటరెడ్డి, పెక్కుమంది రైతులు పాల్గొన్నారు.

ప్రత్తి ప్రదీపులు శ్రీ జి. ఆర్. పద్మశ్రీ "కృష్ణాప్రత్తి" వంగడం చరిత్రను వివరించారు. ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు శ్రీ కామేశ్వరరావు నీటి సరఫరా విషయం గురించి ప్రసంగిస్తూ రైతులలో క్రమశిక్షణ లేనందున ఇతర గ్రామాల వారికి నీటి కొరత ఏర్పడుతున్న దన్నారు.

స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ పి. సుబ్బారావు బ్యాంకు రైతులకు ఇచ్చే బుణ సహాయాన్ని వివరీకరించారు.

సహకార శాఖ డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ పి. సూర్యనారాయణరావు రైతులు తమ ఆర్థికావసరాలను ఎలా తీర్చుకోవచ్చునో వివరించారు.

మిస్సి ఏజంటు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం రైతులకు కిట్టుబాటు ధరల ఏర్పాటుకు కృషి చేయగలమన్నారు. సభాధ్యక్షులు శ్రీ గోనెల "కృష్ణా ప్రత్తి" మూడు వేల ఎకరాలలో పండించడానికి ప్రయత్నించవలెనని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ అయ్యరాం వందన సమర్పణం చేశారు.

నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్‌రాజీనామా ఆమోదం

నంద్యాల, ఏప్రిల్ 25 — స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ వి. ఇంజుబన్న తమ పదవికి పెట్టిన రాజీనామా 19 వ తేదీన కౌన్సిల్‌వారు ఆమోదించి, కౌన్సిల్ సభ్యులు ఆయనకు వీడ్కోలిచ్చారు.

చైర్మన్ పదవికి మునిసిపాలిటీ చట్టం సెక్షన్ 25 కింద కొత్త చైర్మన్‌ను 35 వ తేదీన సబ్‌కలెక్టరు సమక్షంలో ఎన్నుకుంటారు.

కొత్త చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగలరని తెలుస్తున్నది.

లైట్లు లేకుండానే ప్యాసింజరు బండి ప్రయాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఏప్రిల్ 25— ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5.55 గంటలకు విశాఖపట్టంలో బయలుదేరిన విశాఖపట్నం—విజయవాడ ప్యాసింజరు రైలులో ఇంజన్‌తో సహా లైటు లేవు.

దువ్వాడనుంచి అది చీకటిలోనే పాసుర కోట వరకు వచ్చినది.

విశాఖనుంచి దువ్వాడ వచ్చేసరికే లైటింగ్ మొత్తంగా పోయినదని. ఎలాగో చీకటిని చీల్చుకుంటూ. ప్రజలు ఇబ్బందిపడకుండా తునివరకు వచ్చి "ఆల్ ఇన్ సర్వన్ మెషీన్" ఇది అంధకారాన్ని అందకారంతోనే ఛేదించుకుంటూ ప్రయాణం కొనసాగిందామని పాసుర్లకోటలో రద్దయినదని అభిప్రాయించారు.

అర్ధరాత్రి లైట్లు లేకుండా - ఇంజన్ లైటు సమయం లేకుండా - రెప్పపాటు ప్రయాణం చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం కిందా అని ప్రయాణీకులు వ్యక్తంచేశారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రజల పరిస్థితి

ముఖ్యమంత్రికి మందస సమితి అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 25— కడచిన రెండు రోజులు నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రధానంగా సోంపేట తాలూకాలో నక్సలైట్లు ఒక పథకం ప్రకారం జరుపుతున్న లూటీలు, కాంగ్రెసు కార్యకర్తల హత్యలు గురించి, మూడేళ్ళనుంచి పరుపగా పంథ విస్తున్న కౌటక పరిస్థితులు, కడచిన ఏడాది సంభవించిన భయంకరమైన గాలివాన—అందువల్ల అన్ని విధాలా అవస్థలకి పెనుకపడిన ప్రజల దుర్భర పరిస్థితులు, ప్రభుత్వం సత్వరమే తీసుకోతగువర్యాలగురించి శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి మందస పంచాయతీ సమితి ప్రెసిడెంట్ శ్రీ ఎమ్ తులసీదాస్ ముఖ్యమంత్రికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు విపులంగా విశదపరచారు.

నక్సలైట్ల కార్యకలాపాలు ప్రభుత్వం దృష్టిలో వున్నాయని. అతి అవసర చర్యలు తీసుకొనగలమని హామీ ఇచ్చారు.

త్వరలో శ్రీకాకుళంజిల్లా ప్రజల సమస్యలను కొనసుకొని, నక్సలైట్ల గురించి ప్రజలు భయపడనవసరంలేదని ముఖ్యమంత్రి అన్నారు.

డాక్టరు గిడుగు సీతాపతి మృతికి రాజమండ్రిలో సంతాపం

రాజమండ్రి, ఏప్రిల్ 25 — ప్రముఖ సాహితీవేత్త, వ్యవహారిక భాషా వాది శ్రీ గిడుగు సీతాపతి మృతికి సంతాప సూచకంగా మొన్న ఇక్కడి లలితా లాడ్జిలో శ్రీ వీరేశలింగం సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన సభ జరిగింది. సభకు శ్రీ రమణావా అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి సమావేశం లక్ష్యాన్ని వివరించారు.

శ్రీయతులు మహాని, వి. వి. వీరాదారి, రవణం శ్రీరాములు ప్రభృతులు ఆంధ్ర వ్యవహారిక భాషాభివృద్ధికి శ్రీ గిడుగు చేసిన సాహితీ సేవలను ప్రస్తుతించారు.

ఆంధ్ర విశ్వసాహితీ వ్యాసరచన పోటీ

హైదరాబాద్, ఏప్రిల్ 25— ఆంధ్ర విశ్వసాహితీ ఈ క్రింది పుస్తకాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నది.

శ్రీ పోతుహాచి సాంబశివరావు వ్రాసిన ఏదురోజుల మజిలి,

శ్రీ ఇచ్చాపురపు రామచంద్రం వ్రాసిన అంతర్యాహిని, చేమంతులు.

పోటీకి ఎంట్రీలు స్వీకరించడానికి 1969 జూన్ 30 వ తేదీ కడవటిరోజు.

సాండర్స్ 70 ట్రాన్సిస్టర్

ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్‌ను మీ 5/-లో వాయిదాలమీద మీ ఇంటికి తెప్పించుకోండి. 3 బ్యాండ్లు 8 ట్రాన్సిస్టర్లుడబుల్ స్పీకర్. మీ ఆర్డరుకోసం వేడి ఇంగ్లీషులో వ్రాయండి. ప్రతిచోట ఏజంట్లు కావలెను. U.S. TRADERS, Post Box No. 1480, DELHI.

ఆకాశవాణి

ఆదివారం ఏప్రిల్ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 కొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 పసిడి వంటలు, 1.50 తెలుగులో వార్తలు, 3.00 గణపతి నాటిక, 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 కృష్ణపాయదారం నాటిక, 7.00 తెలుగులో వార్తలు, 7.15వంటపసిడి 7.45తరుణదారతి, 8.15 చిత్రతరంగిణి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 రాగం, తానం, పల్లవి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 గణపతి నాటిక సా॥ 6.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 తెలుగుపాట 7.30 లలితసంగీతం, 8.15 ప్రసంగం, 8.25 ఈ మానవుపాట 8.30 మీరు కోరినపాటలు, 9.00ఆంగ్లంలో వార్తలు, 9.15 కరాటక సంగీతం, 10.35 జన గణ మన ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

ఉ॥ 6.00 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగుణసంగీత. మ॥2.00చిత్రపటి నే2.10ఉర్దూలో వార్తలు. 2.20 మగసంగీత 2.30 బిస్మిల్లాఖేలియే. సా॥ 8.00 చిత్రపటి నే, 8.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్య సంగీతం, 7.30చిత్రగానం, 8.00 పెల్లిశై. 10.30 హిందూస్థానీ సంగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు,మ॥12.30సూర్యకాంతి. 1.30 చిత్రగానం. 1.40 వాద్యగోష్ఠి. 3.00 మీరుకోరినపాటలు. 3.30నాటిక(తమిళం) 5.30చిత్రగానం,6.00విరామసంగీతం 6.30 వాద్యసంగీతం 7.15తమిళవార్తలు 7.30 వ్యవసాయదారులకు, 8.30 దూరదర్శన్ 8.45 రేడియో న్యూస్‌రీల్. 9.00 ఆంగ్లములో వార్తలు, 9.30 ఇళక్కియేదు 11.00 జనగన మన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంబలి గీతం, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 ఆటవిడుపు, 9.15 వాద్యసంగీతం, 9.30 కరాటకగానం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 అభిజాతభరత నాటక కార్యక్రమం. సా॥5.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాస్ ఎ వలె. 7.00 తెలుగులోవార్తలు 7.1 పెల్లిశై 7.30 గీతమాలిక. 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

కంకిపాడు సమితి కాంగ్రెసు

పటమటలంక, ఏప్రిల్ 25— ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు కంకిపాడు కాంగ్రెసు కార్యకర్తల సమావేశం శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రంలో జరుగుతుందని, కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కానసభ్యులు శ్రీ రేపాల బుచ్చియ శేషయ్య తెలిపారు. కానసభ్యులు శ్రీ అక్కినేని కాస్కరారావు పాల్గొంటారని అధ్యక్షులు శ్రీ దెన్నుపాటి శేషగిరిరావు తెలియజేశారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 17

Applications are invited for undermentioned posts. Age as on 1.1.69 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 168, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 26th May, 1969 (9th June, 1969 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 7 permanent but appointment to be made on temporary basis. Posts at S. Nos. 1 and 5 temporary but likely to be retained on permanent basis. Post at S. No. 3 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 4 and 6 temporary but likely to continue. Post at S. No. 8 temporary and likely to continue on year to year basis. Post at S. No. 9 temporary.

Post at S. No. 1 reserved for Scheduled Castes candidate, if available; otherwise to be treated as unreserved.

1. One Project Officer (Fertilizer), Ministry of Petroleum & Chemicals, Mines & Metals (Department of Petroleum & Chemicals). Pay Rs. 1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) M.Sc. degree in Chemistry or degree in Chemical Engineering/Technology of a recognised university/institute or equivalent. (ii) About ten years' practical experience connected with project planning, process evaluation and development in a chemical industry or equ

1968-69 లో రాష్ట్రంలో ధాన్యోత్పత్తి 22 శాతం తరుగుదల

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

హైదరాబాద్, ఏప్రిల్ 25— ఆంధ్ర ప్రదేశ్‌లో 1967-68 సంవత్సరంలో 84 లక్షల రెండు వందల ఎకరాలలో వరి పండించారు. 1968-69 సంవత్సరానికి 65 లక్షల 97 వేల అరు వందల ఎకరాలలో సేద్యం జరిగింది. అంటే ఇందువల్ల రాష్ట్రంలో 22 శాతం మేరకు వరి పండించడం వదిలిపోయిందని ఒక అధికార నివేదికవల్ల తెలుస్తున్నది.

ఈ ఏడాది ఖరీఫ్ పంటకాలంలో 47 లక్షల 99 వేల 4 వందల ఎకరాలలో సేద్యం జరిగింది. అంతకు పూర్వం సంవత్సరం ఇదే కాలంలో 64 లక్షల 97 వేల ఎకరాలలో వరి పండించారు.

అంటే 25 శాతం ఉత్పత్తి వదిలిపోయిందన్నమాట. అంతేకాకుండా రాబీ పంట ఈ సంవత్సరం 17 లక్షల 38 వేల 3 వందల ఎకరాలలో పండించారు. కడచిన సంవత్సరం ఇదే పంటకాలంలో 19 లక్షల 63 వేల 2 వందల ఎకరాలలో పండించారు. అంటే పదకొండు శాతం ఉత్పత్తి వదిలిపోయింది.

కడచిన సంవత్సరంతో పోల్చి చూచినట్లయితే ఈ సంవత్సరం ఖరీఫ్ పంట సేద్యంలో ఒక్క గుంటూరు జిల్లా తప్ప రాష్ట్రంలో మిగిలిన జిల్లాలన్నిటా ఉత్పత్తి వదిలిపోయింది.

ఈ ఉత్పత్తి వదిలిపోవడానికి కారణం 1968 ఆగస్టు జూన్ నెలలో నైఋతి ఋతు వర్షాలు విఫలం కావడమే.

ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకాలంలో ఆంధ్ర ప్రాంతంలో 19 శాతం ఉత్పత్తి వదిలిపోయింది. తెలంగాణాలో 10 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. మొత్తం మీద 25 శాతం వరి ఉత్పత్తి రాష్ట్రంలో వదిలిపోయింది.

తెలంగాణా ప్రాంతంలో ఉత్పత్తి ఇంత వదిలిపోవడానికి కారణం అక్కడ చిన్న తరహా నీటిపారుదల వనరులు తగినంత సేద్యపు నీటిని నష్టాలు చేయక పోవడమే. ఆ ప్రాంతంలో అవే ప్రధానమైన నీటి వనరులు.

రాబీపంట కాలంలో ఈ సంవత్సరం జరిగిన వరిసేద్యం కడచిన ఏడాది రాబీ పంట కన్న వదకొండు శాతం తక్కువ.

ఆంధ్రలో మాత్రం ఉత్పత్తి పాడు మాత్రంగా వదిలిపోయింది. తెలంగాణాలో 43 శాతం ఉత్పత్తి తగ్గింది.

ఈ సంవత్సరం రాష్ట్రంలో వరి 33 లక్షల 44 వేల 2 వందల టన్నుల మేరకు వుండవచ్చు. కడచిన ఏడాది 4.8 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది. అంటే 27 శాతం వదిలిపోయింది.

ఢిల్లీలో జరిగిన వైస్-ఛాన్సలర్ల సమావేశ దృశ్యం

సికిందరాబాద్, మద్రాస్ మధ్య ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌బండి

ప్రతిపాదన జరిగినట్లు

శ్రీ కె. ఎస్. చార్యులు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

హైదరాబాద్, ఏప్రిల్ 25— దక్షిణమధ్య రైల్వేకు చెందిన సికిందరాబాద్ డివిజన్ రైల్వే వినియోగదారుల సంఘం 64 వ సమావేశం డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. చార్యులు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగింది.

సికిందరాబాద్—నవనగర్, సాల్కొటార్ (మద్రాస్, మధ్య ఒక ఎక్స్‌ప్రెస్ గూడ్స్ ట్రైయిన్‌ను నడిపాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలియజేశారు.

ప్రయాణీకులకు సౌకర్యార్థం మంజూరు చేసిన ప్రతి ఎకరంలో వున్న వివిధ నడుపాయాలను. 1968-69 లో సంపూర్తి చేసిన కార్యక్రమాలను. 1969-70 సంవత్సరానికి రైల్వే వినియోగదారుల నడుపాయాల కమిటీ ఆమోదించిన కార్యక్రమాల గురించి అధ్యక్షులు వివరించారు.

నవనగర్, విజయవాడ, విట్టిగిడ్డ, శంకరపల్లి, చికల్ తానా, దేవరకొండ, ఆదిలాబాద్ స్టేషన్లలో వినియోగదారులకు నడుపాయాలు. మన్మాడ — కాచిగుడా సెక్షన్‌లో స్టేషన్ల విద్యుదీకరణ గురించి ఈ కమిటీ చర్చించింది.

ఉస్మానియా యూనివర్శిటీ నూతన ఉపాధ్యక్షులు

రాష్ట్ర గవర్నర్‌చే సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ నియామకం

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

హైదరాబాద్, ఏప్రిల్ 25—

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రావాడ సత్యనారాయణను నియమించారు.

ఆయన పదవీకాలం మూడు సంవత్సరాలుగా నిర్ణయించారు.

ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న డాక్టర్ డి. ఎస్. రెడ్డి స్థానే డాక్టర్ సత్యనారాయణ నియమితులైనారు.

ఈ నియామకాన్ని విశ్వవిద్యాలయం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అయిన శ్రీ బండూభాయ్ దేశాయి నేడు చేశారు.

డాక్టర్ సత్యనారాయణ మే ఒకటవ తేదీన భాధ్యత తీసుకుంటారు.

విద్యార్థులు, అధ్యాపక వర్గంచే మహా నంగా గౌరవించబడుతున్న డాక్టర్ సత్యనారాయణ వయస్సు 55 సంవత్సరాలు. ఆయన ప్రస్తుతం విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకుల సంఘం అఖిల భారత సమాఖ్య అధ్యక్షులుగా వున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ స్థాయిలలో పీరు 35 సంవత్సరాల పాటు పదవులను నిర్వహించారు.

ఉస్మానియా పిజిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్‌గాను, డీన్‌గాను వున్న డాక్టర్ రావాడ సత్యనారాయణ తన అనితర స్వయం కృషివల్ల, సామర్థ్యం మూలంగా ఉన్నత పదవులను పొందారు.

మార్చి నెలలో ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రథమ తెలంగాణా సదస్సుకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కాని తెలంగాణా ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి నివ్వవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

సంయుక్త కార్యాచరణ సంఘం రద్దు

తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

హైదరాబాద్, ఏప్రిల్ 25— సంయుక్త కార్యాచరణ సంఘం రద్దయినట్లు వెలువడిన ప్రకటనను తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం విన్న వినిపించింది. తెలంగాణా ప్రాంతంలోని ఉద్యోగులలో విభేదాలు కల్పించడానికే ప్రభుత్వం ఇచ్చాపూర్వకంగా ఇట్టి ప్రయత్నాలు చేస్తున్నదని ఎన్. జి. ఓ. ల సంఘం ఆరోపించింది.

తెలంగాణా ఉద్యోగుల సదస్సులను ఏర్పాటు చేయడం ద్వారా పోరాటాన్ని తీవ్రతరం చేయాలని సంయుక్త సంఘం ఏప్రిల్ 20 వ తేదీన సమావేశమై తీర్మానించినట్లు తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. ఎన్. దారి తెలియచేశారు.

అయితే, మరునటి దినమే అకస్మాత్తుగా సంయుక్త సంఘం వ్యవస్థాపక అధ్యక్షులైన ఎన్. జి. ఓ. ల సంఘానికి తెలియకుండా సంయుక్త సంఘం రద్దును పరిచయించిన ప్రకటన పత్రికలలో వెలువడింది. దీనివల్ల తెలంగాణా ఉద్యోగుల లక్ష్యాన్ని భంగ మొనర్చేందుకు కన్వీనర్ దురాలోచన వ్యక్తమవుతున్నదని ఆయన అన్నారు.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 25—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	475.00
10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల 75 కి.గ్రా.	47.00
వెంబర్లు	—

బియ్యం (పాతవి)

అక్కుపట్ల 100 కి. గ్రా	108.00
వెంబర్లు	118.00

అపరాలు

కందులు	76.00
మినుములు	97.00
పెసలు	102.00
శనగలు	88.00
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	393.70

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 25—

(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	143.00
వేరుశనగ నూనె	383.00
వేరుశనగ పిండి	42.00
ఆముదం నూనె	255.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఏప్రిల్ 25—

శ్రీ కె. అయ్యప్పకాస్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్: నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	80.00	84.00
ఎర్ర జొన్నలు	64.00	72.00
పచ్చ జొన్నలు	60.00	62.00
పసుపు	368.00	430.00
కందులు	84.00	86.00
చిన్న కందులు	70.00	76.00
ఎర్ర కందులు	77.00	80.00
పెసలు	107.00	109.50
మినుములు	90.00	100.00
శనగలు	86.00	88.00
ఉలవలు (నల్లవి)	59.00	60.00
బొబ్బర్లు	70.00	100.00
పప్పులు	60.00	62.00
తైదులు	59.00	60.00
చెక్క జొన్నలు	60.00	62.00
మిరపకాయలు	270.00	300.00
చింతపండు	110.00	170.00
ఉల్లిగడ్డలు	18.00	23.00
గోధుమలు	115.00	120.00
గోధుమలు (ఆస్ట్రేలియా)	120.00	—
పక్క గోధుమలు	—	—
తునుములు	93.00	100.00
నువ్వులు	210.00	240.00
ఇలాతిపలుపులు (పెద్దవి)	210.00	—
ఆముదాలు	100.00	102.00
ప్రత్తి గింజలు	65.00	180.00
పెద్ద కందిపప్పు	119.00	120.00
చిన్న కందిపప్పు	108.00	110.00
మినపప్పు	134.00	135.00
పెసరపప్పు	144.00	145.00
శనగపప్పు	100.00	102.00
పిరిశనగ పప్పు	115.00	116.00
ధనియాలు	160.00	—
ఇలాతికాయ	70.00	135.00

తమిళనాడుకు కేంద్రం సహాయం

శ్రీ కరుణానిధి వివరణ

వెల్లూరు, ఏప్రిల్ 25—కరవు సహాయక కార్యక్రమాలకు ఇరవై కోట్లు ఇవ్వాలని తమిళనాడు కోరింది కోరినట్టుగా కేంద్రం తేలాయిస్తే ఆ సొమ్మును తాండవే ఉపయోగించడం జరుగుతుందని. అయితే కేంద్రం ఆలాగా మంజూరు చేయడానికి నిరాకరిస్తే కాంగ్రెసేతర పార్టీల నాయకత్వం వహిస్తున్నరాష్ట్రాలమధ్య కేంద్రం చూపించేవక్షపాతాన్ని ప్రజలకు బాగా తెలియచెప్పడానికి ఉపకరిస్తుందని శ్రీ కరుణానిధి విన్న ఇక్కడ అన్నాడు.

తమిళనాడు స్పీకరు, కార్మిక మంత్రి తనను కలసి సన్నాహిస్తున్న సభలో ప్రసంగిస్తూ ప్రస్తుతం తమిళనాడు అంతా మంచి నీటి సమస్య ఎదురిస్తున్నదని అన్నాడు.

తొలుత సహాయక కార్యక్రమాలకు రెండు కోట్లు కేటాయించడం జరిగిందని. అది చాలకపోతే ఇంకా అయిదు కోట్లు ఇస్తారని శ్రీ కరుణానిధి అన్నారు.

ఉత్తర ఆర్కాట్ జిల్లా చాలా తీవ్రంగా వున్నందువల్ల దానికి కోటి 15 లక్షలు ఇస్తామని అయన పేర్కొన్నారు.

పెరూడు రాష్ట్రంలోని ప్రధాన పాలక సంస్థలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గంలో వ్యవహారాల మంత్రి శ్రీ వి. ఎం. పాటిల్ అధికారపక్ష కేంద్రీకరణపై ప్రసంగించినట్లు హోప్యేట వార్త.

క్రీడాభిరామం

కొచ్చిన్‌లో నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ పోటీలు

ఆంధ్ర - మహారాష్ట్రల మధ్య డ్రాగా ముగింపు

కొచ్చిన్, ఏప్రిల్ 25—

ఇక్కడ జరుగుతున్న నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ పోటీల రెండవ రౌండులో, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం మహారాష్ట్ర పోలీసు జట్ల మధ్య నిన్న జరిగిన పోటీ డ్రా అయింది.

రెండు జట్లు చెరిఒక గోలు చేసినవి అట పొరంభమైన ఎనిమిదవ నిమిషంలో మహారాష్ట్ర జట్టు తెగువ చూపి గోలు చేసింది.

ఈ పోటీ సమయపుట్టీల మధ్యనే జరిగిందని చెప్పవచ్చు.

మొత్తం ఆంధ్ర జట్టు బెంగుళూరు జట్టుపై నీడు గోలు చేసి ఓడించింది. బెంగుళూరు రెండు గోలు మాత్రమే చేసింది. అటు వంటి జట్టు మహారాష్ట్రతో ఆడవలసినప్పుడు కొంత పాటవం తగ్గిందనే చెప్పాలి.

తిరిగి రెండు జట్లమధ్య మొదట అట ప్రారంభమవుతుంది.

మహిళల హాకీ టెస్టులో సింగపూర్‌పై సింహళం గెలుపు

కొలంబో, ఏప్రిల్ 25—సింగపూర్‌కు సింహళానికి మధ్య సింహళంలోని కండీలో మహిళల హాకీ మొదటిటెస్టు పోటీలో సింహళం జట్టు గెల్చింది.

మ్యూనిచ్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియాకు మొదటి రౌండులోనే ఓటమి

మ్యూనిచ్, ఏప్రిల్ 25— ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి వెళ్ళిన ముగ్గురు భారతీయ క్రీడాకారులు మొదటి రౌండులోనే ఓడిపోయారు.

అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ పోటీలు

పురుషుల సింగిల్స్‌లో హసెగ్వా ఇటాలు 32 వ స్థానానికి చేరిక.

మ్యూనిచ్, ఏప్రిల్ 25 — ఇక్కడ జరుగుతున్న 30 వ అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ పోటీలో ప్రపంచ విజేతలైన జపాన్ హసెగ్వా, జపాన్ ఛాంపియన్ షెయిగో ఇటాలు నిన్న చాలా సులభంగా 32వ స్థానంలో నిల్చారు.

ఇటో 15 నిముషాలలో 21.11, 21.8, 21.15 స్కోర్లుతో బెల్జియంకు చెందిన రాపిపేరిన్‌ను ఓడించాడు.

పశ్చిమ జర్మనీకో అనూహ్యమైన ఇబ్బందులకు లోనైన హసెగ్వా ఇంగ్లండ్ ఛాంపియన్ డేవిస్‌సిర్‌ను 21-18, 21-17, 21-19 స్కోర్లుతో ఓడించాడు.

26 వ తేదీన "గ్రాండ్ ఫినాలే" అయినందున రాష్ట్రంలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ పరూక్ మరికార్ పెలవు ప్రకటించినట్టు కర్తైకార్ వార్త.

తెలుగు ఫిలిం డిస్ట్రిబ్యూటర్లకు

మనవి

ముక్తా ఫిలిమ్సు వారి "బొమ్మలాట"మే M.V.R. మూవీస్‌వారి బొమ్మనవాన పాటిక నేర వరిబోధక తెలుగు చిత్రం "బొమ్మలాట" A. V. M. మూవీటోన్ సువ్వాంగ సుందరంగా తయారై ఈ నెలాఖరుకు అందివ్వడానికి సిద్ధమవుతుంది. జయశంకర్, జయలలిత, మనోరమ, సచ్చూరి నటన, లారెల్ హార్డీలను మరిపించు నాగేష్ & చోలా కడుపుబ్బ నవ్వించే హాస్యము మహాకవి శ్రీ శ్రీ గారి మాటలు, పాటలు, పిఠాపురం, సుశీల, L. R. ఈశ్వరి, బాలసుబ్రహ్మణ్యంల మధురమైన పాటలు. తమిళనాడులోమాదిరి తెల్లారువారీగా, పిరియారువారీగా అమ్మవలసివాడు. తెలుగు చిత్రాలకు లక్షలు పెట్టుబడి పెట్టి తిరుపతి వెంకటేశ్వరునిపై భారము వేస్తారా! లేక అక్కువ పెట్టుబడితో శ్రద్ధగా తీసుకొని గ్యారంటీ లాభము పొందుతారా!! త్వరపడండి!

M V. R MOVIES, తాడేపల్లిగూడెం.
West Godavari (A.P.)



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Naral Venkateswara Rao.